వాతావరణం
గరిష్ఠం 29.5°
కనిష్ఠం 6.0°

నమస్తే తెలంగాణ
# ఆదిలాబాద్

శుక్రవారం 5, జనవరి 2018 ntnews.com ntadilabad.com పేజీలు : 16

'నాగోబా' ఏర్పాట్లు
## వేగవంతం చేయాలి

16

- భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి
- ఎక్కడా లోపాలు తలెత్త వద్దు
- కలెక్టర్ దివ్య దేవరాజన్
- జాతరపై అధికారులతో సమీక్షా సమావేశం



ఈ నెల 16న ప్రారంభమయ్యే కెస్లాపూర్ నాగోబా జాతర ఏర్పాట్లను వేగవంతం చేయాలని కలెక్టర్ దివ్య దేవరాజన్ అన్నారు. టీటీడీసీ సమావేశ మందిరంలో గురువారం అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. జాతర ఏర్పాట్లపై అడిగి తెలుసుకున్నారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. శాఖల వారీగా కేటాయించిన పనులు పూర్తి చేయాలన్నారు. అనంతరం స్వచ్ఛ మిషన్‌పై ఎంపీడీవోలు, ఏపీఎం, ఈవోపీఆర్డీ వివిధ శాఖల ఇంజినీర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

- ఆదిలాబాద్ అర్బన్ / నమస్తే తెలంగాణ




కస్తూర్బాల్లో
## ఇంటర్ విద్య

కేజీ టూ పీజీ ఉచిత విద్య అమలు కోసం ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా సర్కారు బడులను బలోపేతం చేయడంతో పాటు డ్రాప్ అవుట్లను తగ్గించేందుకు కసరత్తు చేస్తోంది. ప్రస్తుతం ఉన్న కస్తూర్బా విద్యాలయాలను అప్‌గ్రేడ్ చేసి ఇంటర్ విద్యాబోధన చేపట్టేందుకు శ్రీకారం చుట్టింది. వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఈ విధానం అమలు కానుండగా.. జిల్లా వ్యాప్తంగా 13 పాఠశాలల్లో 2336 మంది బాలికలు ఉన్నత చదువులు చదివేందుకు అవకాశం ఏర్పడనుంది.

- ఆదిలాబాద్ / నమస్తే తెలంగాణ ప్రతినిధి

వివరాలు 3లో..

- విద్యాలయాల అప్‌గ్రేడేషన్
- వచ్చే విద్యా సంవత్సరం నుంచి అమలు
- నిరుపేద విద్యార్థుల ఉన్నత చదువులకు అవకాశం




అభివృద్ధికి
## ప్రణాళికలు

గిరిజనుల్లో అభివృద్ధికి దూరంగా ఉన్న కొలాం, తోటి, మన్నేవార్‌ల ఆర్థిక పరిపుష్టికి ఐటీడీఏ అధికారులు ప్రణాళికలు తయారు చేశారు. వారి జీవన ప్రమాణాల్లో మార్పులు తీసుకొచ్చేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేకంగా (కన్జర్వేషన్ కం డెవలప్‌మెంట్ ప్లాన్- సీసీడీపీ ) ఆదిమ గిరిజన అభివృద్ధి పథకాన్ని రూపొందించారు. దీని ద్వారా ప్రతి ఆర్థిక సంవత్సరం నిధులు కేటాయిస్తారు. వారి ఆర్థిక పరిపుష్టికి అనేక చర్యలు చేపడుతారు. యూత్ ట్రైనింగ్ సెంటర్ ద్వారా 34 మంది పీటీజీ నిరుద్యోగ యువకులకు డ్రైవింగ్‌లో శిక్షణ ఇప్పించారు. రూ.50 లక్షలతో వారికి ఆటోలను అందించి జీవనోపాధి కల్పించారు. పీటీజీలకు ప్రధాన మంత్రి జీవన జ్యోతి బీమా యోజన పథకం ద్వారా 14 మండలాలకు చెందిన గిరిజనులకు ఇన్సూరెన్స్ చేయించారు.

- ఉట్నూర్, నమస్తే తెలంగాణ

- గిరిజనులకు సీసీడీపీ నిధులు
- పీటీజీ గ్రామాలకు మెరుగైన సౌకర్యాలు
- యువకులకు ఉపాధి శిక్షణ
- ఆర్థిక పరిపుష్టికి తోడ్పాటు

3లో..




మాట్లాడుతున్న ఎస్పీ విష్ణు వారియర్

శాంతి భద్రతల పరిరక్షణ బాధ్యత
## పోలీసులదే

16

- ఎస్పీ విష్ణు వారియర్
- ఇంద్రవెల్లి పోలీస్‌స్టేషన్ సందర్శన

## వాగులో పడి ఒకరు దుర్మరణం

**తలమడుగు :** మండలంలోని సుంకిడి గ్రామ శివారు ప్రాంతంలో ఉన్న వాగులో బుధవారం ప్రమాదవశాత్తు పడి సందర్ల నర్సిములు(57) మృతి చెందాడని ఎస్సై సుబ్బారావు తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. సందర్ల నర్సిములు బుధవారం ఉదయం చేపలు పట్టడానికి వెళ్లి సాయంత్రం వరకు ఇంటికి తిరిగి రాలేదు. దీంతో కుటుంబీకులు ఆందోళన చెందారు. గురువారం ఉదయం వాగులో మృతదేహం తేలడంతో కుటుంబీకులు శోకసంద్రంలో మునిగిపోయారు. ప్రమాదవశాత్తు వాగులో పడి మృతిచెందినట్లు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చెప్పారు.

## ఎక్సైజ్ ఉద్యోగులకు పురస్కారాలు

**ఆదిలాబాద్ అర్బన్, నమస్తే తెలంగాణ :** గుడుంబా, దేశీదారు నియంత్రణలో చురుకైన పాత్ర పోషించిన ఎక్సైజ్ ఉద్యోగులకు ఉత్తమ సేవా పురస్కారాలు లభించాయి. ఇచ్చోడ ఎక్సైజ్ ఎస్సై హన్మంత్‌రావు, హెడ్‌కానిస్టేబుల్ ముత్యం గురువారం రాష్ట్ర రాజధానిలోని హైదరాబాద్‌లో డైరెక్టర్ ఆఫ్ ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ కమిషనర్ అకున్ సబర్వాల్ చేతుల మీదుగా ప్రశంసా పత్రంతో పాటు నగదు పురస్కారాలను అందుకున్నారు. వీరికి ఎక్సైజ్ శాఖ అధికారులు, మినిస్టీరియల్ సిబ్బంది, పలువురు ఉద్యోగ సంఘాల నాయకులు అభినందనలు తెలిపారు.

## బైక్ తాకట్టు పెట్టుకోమని చెప్పి హైటెక్ మోసం

**కుంటాల :** మండలంలోని అందకూర్ గ్రామంలో గురువారం హైటెక్ మోసం జరిగింది. గ్రామానికి చెందిన ఈసరి పోసాని అనే బీడీ కార్మికురాలు తన ఇంటి ముందు బీడీలు చూడుతూ ఉండగా.. ఓ గుర్తు తెలియని వ్యక్తి బైక్‌పై వచ్చాడు. తన స్నేహితుడు రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడని, అత్యవసరంగా రూ. 5వేలు కావాలని నమ్మించాడు. రూ. 5వేల కోసం తన ద్విచక్రవాహనాన్ని ఉంచుకోవాలని సూచించడంతో సదరు వ్యక్తి మాటలను గుడ్డిగా నమ్మిన పోసాని అప్పనంగా రూ. 5వేలు ముట్టజెప్పింది. పోసాని ఇంట్లోకి వెళ్లగానే వ్యక్తి బైక్‌తో సహా ఉడాయించాడు. తాను మోసపోయానని గమనించిన పోసాని లబోదిబోమంది. ఎస్సై యూనీస్‌కు ఫిర్యాదు చేసింది. పోసాని అందించిన ప్రాథమిక వివరాల ప్రకారం.. పోలీసులు కేసు నమోదు చేసుకొని నిందితుడి కోసం గాలిస్తున్నారు.

## సాంగ్వీలో ఒకరి ఆత్మహత్య


మోహన్ మృతదేహం

**జైనథ్ :** మండలంలోని సాంగ్వీ గ్రామానికి చెందిన చుక్కబొట్ల మోహన్(25) గురువారం క్రిమి సంహారక మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై పుల్లయ్య తెలిపారు. ఆయన తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.. ఏనుగు గంగారెడ్డి వద్ద మోహన్ పాలేరుగా పని చేస్తున్నాడు. ఈ క్రమంలో రోజువారీగా పనుల నిమిత్తం గురువారం ఉదయం ఇంట్లో నుంచి వెళ్లాడు. అప్పటికే అతడు క్రిమి సంహారక మందు తాగడంతో ఇంటి ముందర వేసిన చలి మంట వద్ద కుప్పకూలాడు. విషయం గమనించిన కుటుంబీకులు హుటాహుటిన ప్రైవేట్ వాహనంలో ఆదిలాబాద్‌లోని రిమ్స్ దవాఖానకు తరలించారు. దవాఖానలో చికిత్స పొందుతూ మధ్యాహ్నం మృతి చెందాడు. అతడు ఏడాది నుంచి మద్యానికి బానిసై జీవితంపై విరక్తి చెంది క్రిమి సంహారక మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు బాధిత కుటుంబీకులు తెలిపినట్లు ఎస్సై వివరించారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

## మూడు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత



పట్టుకున్న ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లు ఇవే..

**జైనథ్ :** మండలం మీదుగా మూడు ట్రాక్టర్లు అక్రమంగా ఇసుక రవాణా చేస్తుండగా పట్టుకున్నట్లు తహసీల్దార్ ప్రభాకర్ తెలిపారు. బేల మండలం నుంచి ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను నిలిపి వేశారు. వారి వద్ద ఎలాంటి ధ్రువపత్రాలు లేకపోవడంతో జరిమానా విధించినట్లు తహసీల్దార్ తెలిపారు. మండలంలో అక్రమంగా ఇసుక, మైనింగ్ తవ్వకాలు చేపడితే సదరు వ్యక్తులపై చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# విద్యుదాఘాతంతో ఇల్లు దగ్ధం



ప్రమాదంలో కాలిపోయిన ఎస్సెస్సీ మెమో


షార్ట్ సర్క్యూట్‌తో కాలిపోతున్న ఇల్లు

**భైంసారూరల్ :** మండలంలోని కోతుల్‌గాం గ్రామానికి చెందిన జైరాం ఇల్లు గురువారం షార్ట్ సర్క్యూట్‌తో దగ్ధమైంది. వివరాలు ఇలా ఉన్నాయి.. జైరాం అతడి కుటుంబీకులు ప్రతి రోజూ మాదిరిగా గురువారం ఉదయం తమ పొలానికి పనుల నిమిత్తం వెళ్లారు. ఉదయం వేళలో ఇంట్లో షార్ట్ సర్క్యూట్ జరగడంతో మంటలు వస్తువులకు వ్యాపించాయి. కొద్ది సేపటికి ఇంట్లో నుంచి పొగలు రావడంతో చుట్టు పక్కల వారు గమనించి జైరాంనకు సమాచారం అందించారు. అప్పటికే పూర్తిగా ఇంట్లో ఉన్న వస్తువులతో పాటు నిత్యావసర సరుకులు, విద్యకు సంబంధించి సర్టిఫికెట్లు, తులం బంగారం, 18 తులాల వెండి, రూ. 30వేల నగదు, రెండు క్వింటాళ్ల కందులు కాలిబూడిదయ్యాయి. జైరాం కుమారుడు ముత్యం డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతున్నాడు. పదో తరగతి నుంచి డిగ్రీ వరకు ఉన్న సర్టిఫికెట్లు కాలిపోయాయని బాధితుడు తెలిపారు. విషయం తెలుసుకొన్న గ్రామస్తులు జైరాం కుటుంబీకులను పరామర్శించారు. వీఆర్వో రాజేశ్వర్ పంచనామా నిర్వహించారు. ప్రమాదంలో రూ. నాలుగు లక్షల వరకు ఆస్తి నష్టం జరిగిందని నివేదిక తయారు చేశారు. ప్రభుత్వం స్పందించి ఆర్థిక సహాయం అందించాలని బాధితుడు జైరాం కోరాడు.

# నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు



వాహనాలు తనిఖీ చేస్తున్న ట్రాఫిక్ పోలీసులు

**ఆదిలాబాద్ అర్బన్, నమస్తే తెలంగాణ :** వాహన దారులు నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని ట్రాఫిక్ ఎస్సై శ్రీనివాస్ అన్నారు. జిల్లా కేంద్రంలో పలు చౌక్‌లలో గురువారం స్పెషల్ డ్రైవ్ చేపట్టి వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్సై మాట్లాడుతూ.. ద్విచక్ర, ఇతర వాహనాలన్నింటికీ తప్పని సరిగా అర్హత, సామర్థ్యం పత్రాలు వెంట ఉండాలన్నారు. వాహనం నడిపే వారు డ్రైవింగ్ లైసెన్సును కూడా వెంట ఉంచుకోవాలని సూచించారు. తనిఖీల్లో పట్టుబడితే శాఖా పరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలను నడుపరాదని, డ్రంక్ అండ్ డ్రైవ్‌లో దొరికితే లైసెన్సు రద్దుతో పాటు క్రిమినల్ కేసులను నమోదు చేస్తామని హెచ్చరించారు. జిల్లా ఎస్పీ విష్ణువారియర్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్‌ను చేపట్టామన్నారు. ప్రతి రోజూ పట్టణంలో పలు కూడళ్ల వద్ద వాహనాల తనిఖీ చేపడుతున్నామని చెప్పారు.

ద్విచక్రవాహన దారులు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. తనిఖీల్లో సిబ్బంది రఘువీర్ సింగ్, సాగర్, అవినాశ్ తదితరులు ఉన్నారు.

## 7న ముస్లిం పర్సనల్ లా కమిటీ బహిరంగ సభ

**ఆదిలాబాద్ టౌన్ :** ఆలిండియా ముస్లిం పర్సనల్ లా కమిటీ బహిరంగ సభను ఆదివారం జిల్లా కేంద్రంలోని చిల్కూరి లక్ష్మి గార్డెన్‌లో ఈనెల 7వ తేదీన నిర్వహిస్తున్నట్లు కమిటీ జిల్లా అధ్యక్ష, కన్వీనర్లు సయ్యద్ బషీర్ ఖాస్మీ మౌలానా, మహ్మద్ ఫారుక్ అహ్మద్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ముస్లిం వ్యక్తిగత చట్టంలో ప్రభుత్వాల జోక్యాన్ని ఏ మాత్రం అంగీకరించమని అన్నారు. వ్యక్తిగత చట్టంలో ఎలాంటి మార్పులు ముస్లిం సమాజం సహించదని వివరించారు. త్రిపుల్ తలాఖ్ విషయంలో కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న చట్టంలో ముస్లిముల మనోభావాలను దెబ్బతీసేలా ఉన్నాయని అన్నారు. ఈ అంశంపై భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇది వరకే చాందా(టి) ఈద్గా ధర్నాలో నిర్వహిస్తామని ప్రకటించారని, అనివార్య కారణాలతో మావల గ్రామ పంచాయతీలోని చిల్కూరి లక్ష్మి గార్డెన్‌లో నిర్వహించేందుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. సాయంత్రం ఆరు గంటలకు ఈ సభ ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ మార్పును గమనించాలని కోరారు. బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా ఆలిండియా ముస్లిం పర్సనల్ లా రాష్ట్ర చైర్మన్ అసాదొద్దీన్ ఓవైసీ, ఇతర జాతీయ కమిటీ నాయకులు, మౌలానా హాజరవుతారని అన్నారు. ముస్లిము మత పెద్దలు ఈ బహిరంగ సభకు హాజరు కావాలని పిలుపునిచ్చారు. దీనికి ఉమ్మడి జిల్లా నుంచి పెద్ద సంఖ్యలో ముస్లిములు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో అబుబాకర్ మౌలానా, హాజీ యూనుస్, మౌలానా షాహిద్‌ఖాన్, సయ్యద్ ఖలీమ్, మోహ్మద్ రోహిత్, సలీమ్ ఉద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## మట్కా ఆడుతున్న ఇద్దరి అరెస్టు

**నిర్మల్ క్రైం :** జిల్లా కేంద్రంలో మట్కా ఆడుతున్న ఇద్దరు యువకులను పట్టుకున్నట్లు పట్టణ ఎస్సై బాలకృష్ణ తెలిపారు. పట్టణానికి చెందిన ఇఫ్తేకర్, ఇమ్రాన్ మట్కా ఆడుతున్న సమాచారం మేరకు దాడి చేసి పట్టుకొని వారి వద్ద నుంచి 3,900 రూపాయల నగదును స్వాధీనం చేసుకొన్నామన్నారు. వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మట్కా ఆడినా, దానికి ప్రోత్సహించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. యువకులు చెడు వ్యసనాలకు లోను కావొద్దని సూచించారు.

# కార్మికుల సమస్యలను పరిష్కరిస్తాం

- బల్దియా చైర్‌పర్సన్ రంగినేని మనీష
- కార్మికులకు యూనిఫాంలు పంపిణీ


కార్మికురాలికి యూనిఫారాన్ని అందజేస్తున్న బల్దియా చైర్‌పర్సన్ రంగినేని మనీష

**తెలంగాణచౌక్ :** **పారిశుధ్య కార్మికులకు** ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకురావాలని మున్సిపల్ చైర్‌పర్సన్ రంగినేని మనీష అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో పారిశుధ్య కార్మికులకు నూతనంగా వచ్చిన యూనిఫాంలను ఆమె గురువారం పంపిణీ చేశారు. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కార్మికులకు, వారి కుటుంబాలకు ఎలాంటి సమస్యలున్నా నేరుగా తనను సంప్రదించాలన్నారు. పారిశుధ్య విభాగం, వాటర్ సెక్షన్‌లో కార్మికులు చనిపోతే వారి పిల్లలకు ఉద్యోగం ఇచ్చి ఆదుకుంటున్నామని తెలిపారు. ఇప్పటికే ఇలా ముగ్గురికి ఉద్యోగాలు ఇచ్చామన్నారు. గతంలో కార్మికులకు నెల నెలా వేతనాలు రాక తీవ్ర ఇబ్బందులు పడేవారని, ఇప్పుడు ప్రతి నెలా వేతనాలు అందిస్తున్నామనారు. రోడ్లు ఊడవడానికి చీపుర్లు లేకపోతే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. సొంత డబ్బులు ఖర్చు చేసి చీపుర్లు కొనుగోలు చేయొద్దని విజ్ఞప్తి చేశారు. తమకు అందుతున్న పీఎఫ్ ఎలా నమోదు చేసుకోవాలో తెలియక ఇబ్బందులు పడుతున్నామని కార్మికులు చైర్‌పర్సన్ దృష్టికి తీసుకురాగా ఆన్‌లైన్‌లో పీఎఫ్ వివరాలను నమోదు చేసేందుకు అధికారులు సహకరించాలన్నారు. కార్మికులు తప్పనిసరిగా యూనిఫారాలు ధరించాలన్నారు. యూనిఫాం ధరించకపోతే ఆ రోజు వేతనాన్ని కట్ చేస్తామని హెచ్చరించారు. రోడ్లపై చెత్త వేయకుండా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. పారిశుధ్య నిర్వహణలో బల్దియా రాష్ట్రంలోనే ముందంజలో ఉందని, అదంతా కార్మికుల ఘనతేనని కితాబిచ్చారు. ఈనెల 8న పట్టణానికి కేంద్ర బృందం వస్తుందని.. ఈ విషయమై కార్మికులకు ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం 236 యూనిఫారాలను కార్మికులకు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఫారుఖ్ అహ్మద్, కమిషనర్ మారుతీ ప్రసాద్, ఈఈ వీరభద్రసింగ్, నవీన్, కార్మికులు పాల్గొన్నారు.

# కస్తూర్బాలో ఇంటర్ విద్య

- విద్యాలయాల అప్‌గ్రేడేషన్
- వచ్చే విద్యా సంవత్సరం నుంచి అమలు
- నిరుపేద విద్యార్థినులకు ఉన్నత చదువులకు అవకాశం



**ఆదిలాబాద్ / నమస్తే తెలంగాణ ప్రతినిధి :** పేద విద్యార్థులకు ఉన్నత విద్యను అందించేందుకు ప్రభుత్వం కేజీ టూ పీజీ విద్యను అందించేందుకు చర్యలు వేగవంతం చేసింది. సర్కారు బడుల బలోపేతానికి చర్యలు తీసుకుంటోంది. ప్రభుత్వ విద్యాలయాల్లో చదువుకుంటున్న పేద విద్యార్థుల సంరక్షణతో పాటు వారు ఉన్నత చదువులు అభ్యసించేలా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా ప్రస్తుతం పదో తరగతి వరకు ఉన్న కస్తూర్బా పాఠశాలల్లో వచ్చే విద్యా సవంత్సరం నుంచి ఇంటర్మీడియట్ విద్య ప్రవేశ పెట్టాలని తీసుకున్న నిర్ణయంతో విద్యార్థినులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. వివిధ కారణాలతో పేద విద్యార్థులు మధ్యలోనే చదువులు మానేస్తుండగా వారిని చదువుల్లో ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం కస్తూర్బా విద్యాలయాలను ఏర్పాటు చేసింది. చదువుకొనే వయస్సులో బడికి రాకుండా ఉన్న బాలికలు, డ్రాప్ అవుట్స్, తల్లిదండ్రులు లేని వారు ఈ విద్యాలయాల్లో చేర్పించి వారికి చదువుతో పాటు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారు. వీరు లేని ప్రాంతాల్లో దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న వారు సైతం ఈ పాఠశాలల్లో చదువుకొనే అవకాశం ఉంది. కస్తూర్బా విద్యాలయాల్లో పదో తరగతి వరకు మాత్రమే ఉండడంతో పేద విద్యార్థులకు ఆ పై చదువులకు నోచుకోవడం లేదు. ఈ విషయంపై దృష్టి కేంద్రీకరించిన రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థులకు మెరుగైన విద్యను చదివే అవకాశం కల్పించేందుకు చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా పదో తరగతి వరకు ఉన్న కస్తూర్బాలను ఇంటర్ వరకు అప్‌గ్రేడ్ చేయాలని నిర్ణయించింది. వచ్చే విద్యా సంవత్సరం నుంచి అమలు చేసేందుకు విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. దీంతో జిల్లాలోని కస్తూర్బా పాఠశాలల్లో చదువుకుంటున్న పేద విద్యార్థులకు ఇంటర్ వరకు ఉచిత చదువులు అభ్యసించే అవకాశం ఉంది.

### బాలికల విద్యకు చేయూత

జిల్లాలోని పేద బాలికలకు నాణ్యమైన విద్యను అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం 13 మండలాల్లో కస్తూర్బా విద్యాలయాలను ఏర్పాటు చేసింది. ఒక్కో పాఠశాలలో 200 మంది విద్యార్థినులు చదువుకొనే అవకాశం ఉంది. జిల్లా వ్యాప్తంగా 13 పాఠశాలల్లో 2336 మంది బాలికలు విద్యనభ్యసిస్తున్నారు. కస్తూర్బా పాఠశాలలపై ఇటీవల అధికారులు నిర్వహించిన సర్వేలో విద్యార్థినులు పదో తరగతి వరకు చదువుకొని మానివేస్తున్నారనే విషయాలు వెలుగుచూశాయి. చదువు మానేసిన వీరు ఆర్థిక సమస్యలతో ఆ పై చదువులు చదువుకోలేకపోతున్నట్లు తెలిసింది. ప్రస్తుతం కస్తూర్బా విద్యాలయాల్లో ఉచిత విద్యతో పాటు భోజన వసతులున్నాయి. చదువు మానేస్తున్న పేద బాలికల కోసం ఇంటర్ విద్యను కస్తూర్బాలో ప్రవేశపెట్టాలని అధికారులు నివేదిక పంపగా.. ప్రభుత్వం ఈ దిశగా చర్యలు తీసుకొంది. వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఇంటర్ విద్యను అమలు చేసేందుకు ప్రణాళికలు తయారు చేస్తున్నారు. ఫలితంగా పేద విద్యార్థినులకు ఉన్నత చదువులు అభ్యసించే అవకాశం ఏర్పడింది.

### కడుపు నిండా భోజనం

కస్తూర్బా పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు జనవరి నుంచి మాంసహారం, నెయ్యి, కోడిగుడ్లతో కడుపునిండా భోజనం అందించేందుకు అధికారులు చర్యలు తీసుకొన్నారు. ప్రభుత్వం పేద విద్యార్థులకు అన్ని రకాల వసతులు కల్పిస్తుండడంతో వారు చదువులో ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులతో పోటీ పడుతున్నారు. ప్రభుత్వం అందిస్తోన్న ప్రోత్సాహంతో మంచి ఫలితాలు వచ్చే అవకాశం ఉందని ఉపాధ్యాయులు అంటున్నారు.

### ఇక ఎలాంటి ఇబ్బందులు ఉండవు..



గతంలో ఏ ప్రభుత్వాలు కస్తూర్బాగాంధీ విద్యాలయాల గురించి పట్టించుకోలేదు. ఇక్కడ పదోతరగతి ఉత్తీర్ణులైన వారు పేదరికంతో ఇంటర్ విద్య చదువులేని పరిస్థితి. గిరిజన గురుకులాల మాదిరిగా కస్తూర్బాలో పై చదువుల కోసం కళాశాలలను ఏర్పాటు చేయడం చాలా మంచిది. రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకున్న నిర్ణయం ఎంతో అభినందనీయం. ఇక మాకు పై చదువుల కోసం ఇబ్బందులు ఉండవు.

*- జమున, పదో తరగతి*

### పేద విద్యార్థులకు మంచి అవకాశం..



కస్తూర్బా విద్యాలయాల్లో ఇంటర్ విద్యను ప్రవేశపెట్టాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం హర్షణీయం. పేదరికం కారణంగా బాలికలు ఇంటర్, ఆపై చదువులు చదువుకోలేకపోతున్నారు. ఇప్పుడు వారికి అవకాశం లభించింది. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందివ్వడంతో చదువుల్లో సైతం బాగా రాణిస్తారు.

*- మల్లిక, ప్రిన్సిపాల్, కస్తూర్బా పాఠశాల, ఇచ్చోడ*



## బాసర ఆలయ సమాచారం

| | |
|---|---|
| మంగళ వాయిద్య సేవ | వేకువ జామున 3.30 నుంచి 4 గంటల వరకు |
| అభిషేకం | ఉదయం 4 నుంచి 5 గంటల వరకు |
| అలంకరణ | ఉదయం 5 నుంచి 6 గంటల వరకు |
| మహా హారతి | 6 గంటలకు |
| అక్షరశ్రీకార, కుంకుమార్చన, దర్శనం, పూజలు | ఉదయం 7.30 నుంచి మధ్యాహ్నం 1గంటల వరకు |
| మహా హారతి, నైవేద్యం | మధ్యాహ్నం 12.30 గంటలకు |
| ద్వార బంధనం | ఒంటి గంట నుంచి 2 గంటల వరకు |
| అక్షరాభ్యాసాలు,కుంకుమార్చన | 2 నుంచి సాయంత్రం 6.00 గంటల వరకు |
| మహా హారతి | : రాత్రి 7.30 |

### పూజా టికెట్ల వివరాలు...

| | |
|---|---|
| అభిషేకం | రూ. 200 (ఇద్దరికి అనుమతి) |
| అక్షర శ్రీకారం | రూ. 100 |
| ప్రత్యేక అక్షర శ్రీకారం | రూ. 1000 |

### వసతులు... (వంద గదులు)

| | | |
|---|---|---|
| తిరుమల తిరుపతి దేవస్థానం : | 89 గదులు రూ.200, హాల్‌లో రెండు గదులు రూ.300 | |
| లక్ష్మి సదనం | 9 గదులు | రూ. 200 |
| సోమ అతిథి గృహం | 4 గదులు | రూ. 1200 |
| యాదగిరిగుట్ట అతిథి గృహం | 4 గదులు | రూ. 800 |
| ద్వారక తిరుమల అతిథి గృహం | 3 గదులు | రూ. 1000 |
| వేములవాడ అతిథి గృహం | 3 గదులు | రూ. 1000 |
| రాజన్న అతిథి గృహం | 2 గదులు | రూ. 1500 |

### ముఖ్య ఫోన్ నంబర్లు...

| | |
|---|---|
| సరస్వతీ దేవస్థాన కార్యాలయం | 08752-255550 |
| ఆలయ విచారణ కేంద్రం | 08752-255503 |
| ఆలయ ఈవో, సోమయ్య | 9491000656 |



# ఆర్థికాభివృద్ధికి ప్రణాళికలు



డ్రైవింగ్‌లో శిక్షణ పొందుతున్న యువకుడు

- గిరిజనులకు సీసీడీపీ నిధులు
- పీటీజీ గ్రామాలకు మెరుగైన సౌకర్యాలు
- యువకులకు ఉపాధి శిక్షణ
- ఆర్థిక పరిపుష్టికి తోడ్పాటు

**ఉట్నూర్, నమస్తే తెలంగాణ :** స్వాతంత్ర్యం సాధించి 70 ఏళ్లు సమీపిస్తున్నా గిరిజన గూడేలకు కనీస సౌకర్యాలు అందని ద్రాక్షగా విషయం తెలిసిందే. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం గిరిజనుల్లో వెనుకబడిన పీటీజీలను ముందుకు తీసుకెళ్లే ప్రయత్నం చేస్తోంది. ఇందుకోసం ( కన్జర్వేషన్ కం డెవలప్‌మెంట్ ప్లాన్-సీసీడీపీ) ఆదిమ గిరిజన అభివృద్ధి పథకం నిధులతో బృహత్తరమైన చర్యలు చేపడుతోంది. ఇందుకు కోసం ఇప్పటికే ఐటీడీఏ ప్రణాళికలు సిద్ధం చేసి వారి ఆర్థిక స్థితిని బాగు చేయడంలో నిమగ్నమైంది. ఇప్పటి వరకు అరకొర వసతులను మెరుగుపర్చడంతో పాటు విద్య, వైద్యం, పౌష్ఠికాహారం, పారిశుధ్యం, యువతీ యువకులకు జీవనోపాధి కోసం శిక్షణలు అందిస్తోంది. పీటీజీలో చదువుకున్న యువతి, యువకులను ఎంపికచేసి వారి గ్రామాల్లో, వారికి అవసరమైన సౌకర్యాలు, ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించేందుకు ఉపయోగించడం, మహిళా గ్రూపుల ద్వారా లోన్లు ఇప్పించడం వంటివి చేస్తున్నారు. ఇప్పటికే ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్ జిల్లాలోని పీటీజీ గ్రామాల్లో సీసీడీపీ నిధులతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి.

### గ్రామాల అభివృద్ధికి ఊతం..

గతంలో సీసీడీపీ నిధులతో ఉమ్మడి జిల్లాలో పీటీజీ గ్రామాలను గుర్తించారు. ఇందులో 20 మల్టీపర్పస్ భవనాలు, 25 పీటీజీ గ్రామాల్లో సీసీ రోడ్లు ఐటీడీఏ ఇంజినీరింగ్ విభాగం ద్వారా నిర్మించారు. ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ ద్వారా నీటి ఎద్దడిని తీర్చేందుకు 28 పీటీజీ గ్రామాలను గుర్తించి బోరుబావులు ఏర్పాటుచేశారు. యూత్ ట్రైనింగ్ సెంటర్ ద్వారా 34 మంది పీటీజీ నిరుద్యోగ యువకులకు డ్రైవింగ్‌లో శిక్షణ ఇప్పించారు. రూ.50 లక్షలతో 34 మందికి ఆటోలను అందించి జీవనోపాధి కల్పించారు. పీటీజీలకు ప్రధాన మంత్రి జీవన జ్యోతి బీమా యోజన ద్వారా 14 మండలాలకు చెందిన గిరిజనులకు ఇన్సూరెన్స్ చేయించారు. ఒకవేళ సాధారణ మరణం సంభవిస్తే రూ.2 లక్షల వరకు ప్రమాదం అందేటట్లు భద్రత కల్పించారు. గ్రామాల్లోని గిరిజన మహిళలను ప్రసూతి సమయంలో సురక్షితంగా వైద్యశాలలకు తరలించేందుకు ఐదు అంబులెన్స్‌లను కొనుగోలు చేశారు.

### విద్యాభివృద్ధికి కృషి..

పీటీజీ కులాల్లో ఉన్నత విద్యాభివృద్ధికి అధికారులు ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగారు. 9 మంది పీటీజీ విద్యార్థులను ఎంపిక చేసి డీఎడ్ శిక్షణ అందించారు. ఐదుగురిని బీఈడీ కోర్సుల్లో చేర్పించారు. 14 మంది విద్యార్థులకు జీఎన్‌ఎం ట్రైనింగ్‌లో చేర్పించి వారి విద్యాభివృద్ధికి ఐటీడీఏ అధికారులు కృషిచేశారు. ఉన్నతమైన వివిధ కోర్సులు చేస్తూ ఫీజులు కట్టలేని విద్యార్థులకు ఆర్థిక సదుపాయాలు కల్పిస్తున్నారు. బాడిబాట కార్యక్రమం ద్వారా బడి మానేసిన ఆదిమ గిరిజన తెగలకు సంబంధించిన పిల్లలను తిరిగి బడిలో చేర్పించారు. ఇప్పటి వరకు 165 మంది బాలురను, 119 మంది బాలికలను గుర్తిం సంబంధిత ఆశ్రమ పాఠశాలల్లో, కేజీబీవీల్లో చేర్పించారు.

### సీసీడీపీ నిధులతో పీటీజీల అభివృద్ధికి కృషి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సీసీడీపీ నిధులతో పీటీజీ గిరిజనులను అభివృద్ధికి నిధులు కేటాయిస్తున్నారు. అందులో భాగంగా పీటీజీ గ్రామాల్లో విద్య, వైద్యం, ఉపాధి కల్పన, మౌలిక సదుపాయాలు, పారిశుధ్యం లాంటి అంశాల్లో అభివృద్ధి చేసేందుకు గతంలో పనులు నిర్వహించాం. ఈ ఆర్థిక సంవత్సరం పీటీజీ కులాల జీవనోపాధిని పటిష్ఠం చేయడంతో పాటు ఆర్థికాభివృద్ధి కోసం మహిళా గ్రూపులకు ఐకేపీ ద్వారా లోన్లు అందించాం. వారు పీటీజీల అభ్యున్నతికి కృషి చేస్తున్నారు.

*- పెందూర్ భీం, ఇన్‌చార్జి పీటీజీ అధికారి*

# బోథ్

ntnews.com ntadilabad.com

## దాడి చేసిన వారిని అరెస్ట్ చేయాలి

**నేరడిగొండ :** మహారాష్ట్రలో దళితులపై జరిగిన దాడులకు కారణమైన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు బోడ అడెళ్లు డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో అంబేద్కర్ సంఘ నాయకులతో కలిసి మాట్లాడారు. ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా ప్రభుత్వం రక్షణ కల్పించాలన్నారు. దాడులకు కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో మద్దెల చందర్, అడిగాం లస్మన్న, మద్దెల నారాయణ, జీఆర్ కుర్మె, నారాయణ స్వామి, జిల్లాసాగర్, లక్ష్మణ్ పాల్గొన్నారు.



నేరడిగొండలో మాట్లాడుతున్న అడెల్లు

**ఇచ్చోడలో బంద్ విజయవంతం**

**ఇచ్చోడ :** మహారాష్ట్రలోని కోరేగావ్‌లో దళితులపై జరిగిన హింసాత్మక సంఘటనకు నిరసిస్తూ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన బంద్ విజయవంతమైంది. ఈ సందర్భంగా పలువురు అంబేద్కర్ యువజన సంఘాల నాయకులు మాట్లాడారు. దళితులపై జరిగిన దాడిని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. కోరేగావ్‌లో జరిగిన హింసాత్మక సంఘటనల నేపథ్యంలో మృతుల కుటుంబాలకు రూ. 10 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. బంద్ సందర్భంగా అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా పోలీసులు బందోబస్తును నిర్వహించారు. కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు కృష్ణకుమార్, అరుణ్ కిల్లారే, నర్వాడే రమేశ్, భగత్ కాశీనాథ్, సోఫాన్ సూర్యకాంబ్లే, ఆయా గ్రామల నుంచి వచ్చిన దళిత సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

**చర్యలు తీసుకోవాలి**

**గుడిహత్నూర్ :** దళితులపై భీమా కోరేగావ్‌లో దాడికి పాల్పడ్డ వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని మాజీ జడ్పీటీసీ, అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ అధ్యక్షుడు మస్కే మాధవ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రోజు రోజుకూ దళితులపై దాడులు పెరుగుతున్నా అదుపు చేయడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని విమర్శించారు. అంతకుముందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. దాడికి నిరసనగా మండల కేంద్రంలో బంద్ జరిగింది. వాణిజ్య సంస్థలు, దుకాణాలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కాలేజీలు బంద్ చేశారు. డీకే ఆనంద్‌రావ్, ససానే సిద్దార్థ్, గోవింద్ బుద్దె, కిషన్ బుద్దె, మాధవ్, కేశవ్ రావ్, గజబార్ ధమ్మానంద్, కామ్లె సిద్దార్థ్, తదితరులు పాల్గొన్నారు.

**దేగామ లో**

**బజార్‌హత్నూర్ :** దళితులపై మహారాష్ట్రలోని కోరేగావ్‌లో జరిగిన హింసాత్మక సంఘటనకు నిరసిస్తూ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో గురువారం ఇచ్చిన బంద్ పిలుపు మండలంలోని దేగామ గ్రామంలో విజయవంతమైంది. పాఠశాలలను, వ్యాపార సముదాయలను స్వచ్ఛందంగా మూసివేశారు. బోథ్ నియోజకవర్గ ఎస్సీ ఎస్టీ హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షుడు కానిందె రాజారాం మాట్లాడుతూ... ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యాక్రమంలో మాల్కన్ కేశావ్, భగత్ వినోద్, కానిందె జగదీశ్, ప్రశాంత్ మునేశ్వర్, భార్గయ్య, గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## దళిత బస్తీ భూములను విక్రయిస్తే కేసులు

**ఇచ్చోడ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న దళిత బస్తీ పథకంలో నిరుపేదలకు పంపిణీ చేసిన భూములను లబ్ధిదారులు విక్రయిస్తే వారిపై క్రిమినల్ కేసులను నమోదు చేసి, పంపిణీ చేసిన భూములను వెనక్కి తీసుకుంటామని తహసీల్దార్ రాథోడ్ మోహన్‌సింగ్ అన్నారు. గురువారం మండలంలోని కోకస్‌మన్నూర్ గ్రామంలో దళితబస్తీ లబ్ధిదారుల ఎంపిక గ్రామ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామంలో అర్హులుగా గుర్తించి వారికి ప్రభుత్వం తరపున మూడు ఎకరాల చొప్పున భూమిని పంపిణీ చేయనున్నామని తెలిపారు.




గ్రామ సభ నిర్వహిస్తున్న అధికారులు

గ్రామానికి చెందిన కత్తెర పాక రాధ, బొంగురాల గంగామణి, మునేశ్వర్ లక్ష్మి, మోతే గంగుబాయి రైతులను దళిత బస్తీలో ఎంపిక చేశారు. వీరికి త్వరలోనే పట్టా పాస్ పుస్తకాలను అందజేస్తామని తహసీల్దార్ వివరించారు. లబ్ధిదారులకు పంపిణీ చేసిన భూములను వారే సాగు చేసుకోవాలని సూచించారు. దళిత బస్తీని మహిళా రైతులు సద్వినియోగం చేసుకుని ఆర్థిక పురోగతిని సాధించాలని వివరించారు. కార్యక్రమంలో సర్పంచి నరాల రవీందర్, ఉప సర్పంచి అగ్గిమల్ల గంగయ్య, రైతు సమన్వయ కమిటీ సభ్యులు, గిర్దావర్ నవీన్ కుమార్, వీఆర్వోలు నాగోరావ్, నర్సయ్య, లబ్ధిదారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ధ్రువీకరణ పత్రాలు జారీ చేయొద్దు

**బోథ్, నమస్తే తెలంగాణ :** లంబాడాలకు ధ్రువీకరణ పత్రాలు జారీ చేయవద్దని గురువారం తుడుందెబ్బ ఆధ్వర్యంలో ఆదివాసీ గిరిజనులు బోథ్ తహసీల్దార్ దుర్వ లక్ష్మణ్‌కు వినతి పత్రం అందజేశారు. వివిధ గ్రామాలకు చెందిన సార్‌మేడీలు, పటేళ్లు, సర్పంచులు, ప్రజా ప్రతినిధులతో పాటు గిరిజనులు తహసీల్దార్ కార్యాలయానికి చేరుకున్నారు. లంబాడాలకు కుల ధ్రువీకరణ పత్రాలతో పాటు, ఏజెన్సీ సర్టిఫికెట్లు ఇవ్వవద్దని కోరారు. పట్నాపూర్, పార్డీ (బీ) సార్‌మేడీలు ఆడెం భీంరావ్, తొడసం బండు, ఐటీడీఏ డైరెక్టర్ మెస్రం భూమన్న, బాబెర ఎంపీటీసీ రామెల్లి భోజన్న, సర్పంచులు సోయం బాపురావ్, కొడప విజయ్, చాకటి కృష్ణమూర్తి, సోలంకి సత్యనారాయణ, జుగునక విశ్వనాథ్, మెస్రం లాల్‌రాం, తదితరులు పాల్గొన్నారు.

**ఇచ్చోడలో...**

**ఇచ్చోడ :** లంబాడాలకు ఎస్టీ కుల ధ్రువీకరణ పత్రాలను ఇక నుంచి రెవెన్యూ అధికారులు జారీ చేయరాదని తుడుం దెబ్బ మండల నాయకులు అన్నారు. గురువారం ఇచ్చోడలో తుడుం దెబ్బ ఆధ్వర్యంలో తహసీల్దార్ రాథోడ్ మోహన్‌సింగ్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు మాట్లాడారు. ఇతర రాష్ట్రాల నుంచి లంబాడాలు వలసలు వచ్చి ఇక్కడ ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు తమకు దక్కకుండా చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో తుడుం దెబ్బ మండల అధ్యక్షుడు ఆత్రం మహేందర్, కొడప నగేశ్, కుమ్రం కోటేశ్వర్, జలైజాకు, జుగ్నాక్ శ్రీకాంత్, యోగేశ్వర్, చాహకటి కృష్ణమూర్తి, చాహకటి రవి తదితరులు పాల్గొన్నారు.



బోథ్‌లో తహసీల్దార్‌కు వినతి పత్రం ఇస్తున్న నాయకులు

**ఎస్టీ జాబితా నుంచి తొలగించాలి**

**నేరడిగొండ :** లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని తహసీల్దార్ గంగాధర్‌కు వినతిపత్రాన్ని ఇచ్చామని తుడుందెబ్బ డివిజన్ అధ్యక్షుడు తొడసం శంకర్ తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని ఆదివాసీ జెండా వద్ద సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లంబాడాలకు, సుగాలీలకు, బంజారాలకు ఎస్టీ కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వడం నిలిపివేయాలన్నారు. జుగ్నక్ సంబన్న, ఆత్రం సోనేరావ్, జుగ్నక్ గంగాధర్, రాయిసెంటర్ లఖంపూర్ సార్‌మేడి ఆత్రం ఇస్రు, ఉప సార్‌మేడి సిడాం భీంరావ్, రాయ్‌పాస్ సిడాం భూమన్న, సలహాదారులు కనక కైలాశ్, కోట్నక్ కోటేశ్వర్, వైస్ ఎంపీపీ ఆత్రం లక్ష్మణ్, దుర్వ రాజు, ఆత్రం భీంరావ్, యాదవ్‌రావ్, తులసీరాం, సురేందర్, పెరుమాండ్ల గంగాధర్, దుర్వ శ్రీహరి, మండాడి కృష్ణ, లింగుపటేల్, బండు పటేల్ తదితరులు పాల్గొన్నారు.

**బజార్‌హత్నూర్‌లో...**

**బజార్‌హత్నూర్ :** లంబాడాలకు ఎస్టీ కుల ధ్రువీకరణ పత్రాలు ఇక నుంచి జారీ చేయవద్దని తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షుడు జల్కె పాండురంగ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయం ఎదుట తహసీల్దార్ ఠాకూర్ రాజేందర్‌సింగ్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో తుడుందెబ్బ మండల అధ్యక్షుడు ఇస్తారి, జిల్లా ఉపాధ్యక్షులు ఉయికే సుదర్శన్, జిల్లా కార్యదర్శి నైతం రమేశ్ పాల్గొన్నారు.

## సొనాలలో ఆదివాసీ భవన్ ప్రారంభం



మాట్లాడుతున్న ఐటీడీఏ డైరెక్టర్ భూమన్న

**బోథ్, నమస్తే తెలంగాణ :** మండలంలోని సొనాల గ్రామంలో గురువారం ఆదివాసీ భవన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఐటీడీఏ డైరెక్టర్ మెస్రం భూమన్న మాట్లాడుతూ... సొనాల ప్రాంతంలోని ఆదివాసీ సమస్యలు తెలుసుకునేందుకు, సమావేశాల ఏర్పాటుకు భవన్‌ను ప్రారంభించినట్లు పేర్కొన్నారు. చుట్టుపక్కల గ్రామాల ఆదివాసీ గిరిజనులు ఏమైనా సమస్యలు ఎదురైతే భవన్‌కు వచ్చి తెలుపవచ్చాన్నారు. సమావేశంలో పార్డీ (బీ) సార్‌మేడి తొడసం బండు, ఆత్రం శంకర్, జుగునక విశ్వనాథ్, మెస్రం లాలురాం, ఆత్రం గంగాధర్, కొడప ఆనంద్‌రావ్, వివిధ గ్రామాల ఆదివాసీలు పాల్గొన్నారు.

## నాగాపూర్‌లో క్రికెట్ పోటీలు

**బోథ్, నమస్తే తెలంగాణ :** మండలంలోని నాగాపూర్ గ్రామంలో ఈ నెల 7 నుంచి ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు యూత్ కమిటీ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. పాల్గొనే జట్లు ఈ నెల 6 సాయంత్రంలోగా రూ. 500 ఎంట్రీ ఫీజు చెల్లించి పేర్లు నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. టోర్నీలో గెలుపొందిన జట్లకు ప్రథమ, ద్వితీయ బహుమతులుగా రూ . 8001, రూ. 5001లు అందించనున్నట్లు పేర్కొన్నారు. వివరాలకు ఫోన్ నంబర్లు 8008198978, 7658948231, 7893436822, 9701075431లకు సంప్రదించాలని తెలిపారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

**తలమడుగు :** మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఎల్‌డీఎమ్ ఎల్‌వీఎస్ ప్రసాద్ అన్నారు. గురువారం మండలంలోని కజ్జర్ల గ్రామంలోని మహిళలకు 10 రోజుల నుంచి ఉట్నూర్ ఎస్‌బీహెచ్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అగర్‌బత్తీల తయారీ శిక్షణలో భాగంగా మహిళలకు సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎల్‌వీఎస్ ప్రసాద్ మాట్లాడుతూ గ్రామంలో మహిళలు అగర్‌బత్తీల తయారు చేయడం అభినందనీయం అన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. మహిళలు శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవలన్నారు. శార్త స్వామి, సర్పంచి నారాయణ రెడ్డి, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల సభా వేదిక నిర్మాణానికి భూమిపూజ

**సిరికొండ :** మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం సభా వేదికకు గ్రామస్తులు, ఎస్సై భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా సిరికొండ ఎస్సై రామగౌడ్ మాట్లాడుతూ పాఠశాలకు గ్రామస్తుల సహకారంతో సభ వేదిక నిర్మించడం అభినందనీయం అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందుతుందని అన్నారు. తల్లిదండ్రులు ఖచ్చితంగా విద్యార్థులను బడికి పంపాలని అన్నారు. వేదిక నిర్మాణానికి రాజన్న, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బాలాజీ రూ.10వేలు విరాళం ఇచ్చారు. కార్యక్రమంలో గ్రామస్తులు బషీర్, రంజాన్, పెంట గంగాధర్, చందు, బియ్యాల మల్లేశ్, దత్తు, ప్రధానోపాధ్యాయుడు నారాయణరెడ్డి, భోజారెడ్డి పాల్గొన్నారు.

## విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

**బోథ్, నమస్తే తెలంగాణ :** వివేకానంద జయంతిని పురస్కరించుకుని బోథ్‌లోని ప్యూపిల్స్ ఎడ్యుకేషనల్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఈ నెల 7న ప్రగతి ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం, క్విజ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు సొసైటీ సభ్యులు తెలిపారు. మండల కేంద్రంలోని పాఠశాలల, కళాశాలలకు చెందిన పాల్గొనే విద్యార్థులు తమ పేర్లు నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. 9014304418, 9533650208 నంబర్లకు ఫోన్ చేసి పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు. రాజకీయాల్లో యువత పాత్రం అనే అంశంపై వ్యాసరచన, కుల వృత్తులపై చిత్ర లేఖనం పోటీలు ఉంటాయని పేర్కొన్నారు.

# ఉట్నూర్

ntnews.com ntadilabad.com



## యాసంగి సాగుపై రైతుల ఆసక్తి



పంటలు సాగు చేస్తున్న దృశ్యం

**ఉట్నూర్, నమస్తే తెలంగాణ :** ఏజెన్సీ పరిధిలోని రైతులు యాసంగి సాగుపై ఆసక్తి కనబరుస్తున్నారు. మండలంలోని 600 ఎకరాల్లో శనిగ పంట, 200 ఎకరాల్లో మొక్కజొన్న, 140 ఎకరాల్లో జొన్న పంటలను వేశారు. ఈ సంవత్సరం రైతులు సాగుచేస్తున్న గోధుమ, మొక్కజొన్న, శనిగ పంట ఆశాజనకంగా ఉన్నాయని మండల వ్యవసాయ అధికారులు పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం యాసంగి పంటతో మంచి దిగుబడి వస్తుందని రైతులు ప్రత్యేక మెళకువలు పాటించాలని సూచిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం పరంపరాగత్ కృషి వికాస్ యోజన (పీకేవీవై) పథకం ద్వారా మండలంలోని చింతకర్ర, ఘన్‌పూర్, దుర్గాపూర్, సాలేవాడ, నర్సాపూర్-జే గిరిజన గ్రామాలను ఎంపిక చేశామన్నారు. గ్రామాల్లో పూర్తిగా సేంద్రియ ఎరువులు వాడుతూ అధిక దిగుబడికి కృషిచేస్తామన్నారు. ఈ పథకంలో ఎంపికైన రైతులకు ఉచితంగా పంటల సాగుపై శిక్షణ నిర్వహించి మూడు సంవత్సరాల పాటు అధికారులు మెలుకువలు, సలహాలు ఇస్తారన్నారు. పంటల అభివృద్ధికి అవసరమైన నిధులు ప్రభు త్వం కేటాయిస్తూ రైతుల అభ్యున్నతికి కృషి చేస్తోందన్నారు. రైతులు సాధ్యమైనంత వరకు సేంద్రియ ఎరువులనే వాడాలని వ్యవసాయ అధికారులు సూచిస్తున్నారు.

రసాయనిక ఎరువులతో భూమి సాంద్రత కోల్పోతుందన్నారు. పంటల్లో అంతర్ పంటల ద్వారా అధిక లాభాలు పొందవచ్చన్నారు.

## రికార్డుల పరిశీలన



రికార్డులు పరిశీలిస్తున్న అధికారులు

**ఉట్నూర్, నమస్తే తెలంగాణ :** రాష్ట్ర ప్రభుత్వం భూ రికార్డుల ప్రక్షాళన చేసి వివరాలను ఆన్‌లైన్‌లో పొందు పర్చేందుకు నిర్వహించిన సర్వే యుద్ధ ప్రాతిపదికన సాగుతోంది. మండలంలోని 16 గ్రామ పంచాయతీల్లో రెవెన్యూ సిబ్బంది భూ సర్వే నిర్వహించారు. రైతుల పేర్లు, భూమి, సమస్యలను పూర్తి స్థాయిలో సేకరించారు. వాటిని ఆన్‌లైన్‌లో నమోదు చేసేందుకు రికార్డులను పరిశీలిస్తున్నారు. తహసీల్దార్ మడావి విశ్వనాథ్ ప్రత్యేకంగా చొరవ చూపి జగిత్యాల జిల్లా నుంచి రెవెన్యూ సిబ్బంది ని ఇక్కడికి రప్పించి సర్వే నిర్వహిస్తున్నారు. ఏజెన్సీలో భూ సర్వే సాగుతుండడంపై గతంలో బదిలీపై వెళ్లిన కలెక్టర్ బుద్ధ ప్రకాశ్ కూడా మెచ్చుకున్నట్లు అధికారులు పేర్కొన్నారు. త్వరలో లక్ష్యం పూర్తిచేస్తామని రెవెన్యూ సిబ్బంది తెలిపారు.

## నేడు దుప్పట్ల పంపిణీ

**ఇంద్రవెల్లి :** మండలంలో గుర్తించిన కొంతమంది నీరుపేదలకు పోలీసు శాఖ ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ చేస్తున్నట్లు ఎస్సై గంగారామ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం మండలంలోని కెస్లాపూర్ నాగోబా ఆలయ ఆవరణలో దుప్పట్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు. కార్యక్రమానికి జిల్లా ఎస్పీ విష్ణు వారియర్‌తోపాటు ఉట్నూర్ డీఎస్పీ వెంకటేశ్ హాజరవుతున్నట్లు తెలిపారు.

## డీలర్ షాపులకు డిజిటల్ మిషన్లు



తహసీల్ కార్యాలయంలో డిజిటల్ మిషన్లు

**ఉట్నూర్, నమస్తే తెలంగాణ :** రేషన్ డీలర్ దుకాణాల్లో కాంట తూకం స్వస్తి చెప్పి డిజిటల్ మిషన్లు అందుబాటులోకి తేవాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో మండలంలోని 32 రేషన్ డీలర్ దుకాణాలకు కొత్తగా వేయింగ్ మిషన్లు తెప్పించారు. ఈ మిషన్‌లను ప్రభుత్వం ఇప్పటికే అందజేయగా ఇటీవలే ఉట్నూర్ తహసీల్దార్ కార్యాలయానికి చేరుకున్నాయి. కాంట బాట్లతో తుకాల్లో దండికొట్టే విధానం స్వస్తి చెప్పాలని ప్రభుత్వం మిషన్‌లను అందుబాటులోకి తెచ్చింది. దీంతో కచ్చితమైన తూకంతో ప్రజలకు బియ్యం, చక్కెర అందనున్నాయి. తహసీల్ కార్యాలయానికి చేరిన మిషన్లను త్వరలోనే డీలర్లకు అందజేస్తామని తహసీల్దార్ మడావి విశ్వనాథ్ అన్నారు. వేయింగ్ మిషన్లపై డీలర్లకు ఒక్కరోజు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు.

## నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ

**బోథ్, నమస్తే తెలంగాణ :** బోథ్ ప్రాంతంలోని నిరుద్యోగ యువతీ, యువకులకు స్వయం ఉపాధి రంగంలో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు తుల సుభాష్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు తుల అరుణ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. అపోలో మెడిస్కిల్స్ ఆధ్వర్యంలో శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. పదో తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు చదువుకున్న వారు శిక్షణకు అర్హులని తెలిపారు. జనరల్ డ్యూటీ అసిస్టెంట్, ఫార్మసీ అసిస్టెంట్, డయాబిటీస్ ఎడ్యుకేటర్, హోం హెల్త్ మైడ్ తదితర విభాగాల్లో శిక్షణ ఉంటుందని అన్నారు. శిక్షణ కాలంలో ఉచిత వసతి, భోజన సౌకర్యం ఉంటుందన్నారు. వివరాలకు అపోలో ప్రతినిధి ప్రవీణ్ ఫోన్ నంబర్ 7995015045కు సంప్రదించాలన్నారు.

## దళితుల బంద్ ప్రశాంతం



ఉట్నూర్‌లో వినతి పత్రం ఇస్తున్న నాయకులు

**ఇంద్రవెల్లి :** మహారాష్ట్రలోని భీమా కోరేగావ్‌లో జరిగిన సంఘటనకు నిరసనగా దళితుల ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన బంద్ ప్రశాంతంగా ముగిసింది. మండలకేంద్రంలోని దళితులతో పాటు దళిత సంఘాల నాయకులు ఉదయం నుంచి సాయంత్రం వరకు దుకాణాలను బంద్ చేయించారు. కార్యక్రమంలో దళితులు, దళిత సంఘాల నాయకులు రామారావ్ పవార్, కిషన్ వాగ్మారే, బోడ్కే దళితానంద్, నాగోరావ్‌సోమోరే, పరత్‌వాగ్ దత్త, అచారే దత్త, సుద్ధోధన్, ప్రశాంత్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

**దాడిచేసిన వారిని కఠినంగా శిక్షించాలి**

**ఉట్నూర్, నమస్తే తెలంగాణ :** మహారాష్ట్ర దళితులపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు దావుల రమేశ్, సమతా సైనిక్ దళ్ వాఘ్మారే భీంరావు అన్నారు. గురువారం తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ మడావి విశ్వనాథ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళితులపై దాడులు చేయడం సమంజసం కాదన్నారు. ఘటనను నిరసిస్తూ బంద్ చేపట్టామన్నారు. ఇలాంటి సంఘటనలు జరగకుండా ప్రభుత్వాలు భద్రత కల్పించాలని కోరారు. కార్యక్రమంలో పంచశీల యూత్ నాయకుడు రోషన్, రమాబాయి మహిళా కమిటీ నాయకులు రంజనాబాయి ఉన్నారు.

**నార్నూర్‌లో...**

**నార్నూర్ :** మహారాష్ట్రలో దళితులపై దాడిచేసిన వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. గురువారం అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో తహసీల్దార్ ముంజం సోముకు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఘటనలు పునరావృతం కాకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ అధ్యక్షుడు ప్రశాంత్, ఉపాధ్యక్షుడు రాజేందర్, సుశీల్ కుమార్, రాజేశ్వర్, చంద్రశేఖర్, కేశవ్, సునీల్, నరేందర్ ఉన్నారు.

## హక్కులు సాధించే వరకూ ఉద్యమం



తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న ఆదివాసీలు

**ఉట్నూర్, నమస్తే తెలంగాణ :** ఎస్టీ జాబితా నుంచి లంబాడీలను తొలగించే వరకు శాంతియుత ఉద్యమం చేపడతామని ఆదివాసీ విద్యార్థి పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెడ్మ బొజ్జు అన్నారు. గురువారం తహసీల్ కార్యాలయానికి గిరిజనులు ర్యాలీగా వచ్చి తహసీల్దార్ మడావి విశ్వనాథ్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లంబాడీలు అక్రమంగా ఎస్టీ హోదాను అనుభవిస్తూ ఆదివాసీలకు తీవ్ర అన్యాయం చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో నాయకులు కుడిమెత మధు, గంగాధర్, వెడ్మ భీంరావు, ఆత్రం తిరుపతి, సిడాం గంగాధర్, బాగుబాయి, రాధబాయి, మరప బాజీరావు, సీతాంరాం, కమ్మిబాయి, భీంబాయి, మహేశ్ ఉన్నారు.

**తహసీల్దార్‌కు వినతిపత్రం**

**ఇంద్రవెల్లి :** ఎస్టీ జాబితాలో దొడ్డిదారిన చేరిన లంబాడీలను జాబితా నుంచి తొలగించాలని ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు సిడాం తులసీ రామ్‌పటేల్, ఆర్కా ఖమ్ము, మెస్రం నాగ్‌నాథ్, కుడే కైలాశ్, కోట్నాక్ బారిక్‌రావ్, పుర్కా బాపురావ్ అన్నారు. గురువారం మండలంలోని ఆయా గ్రామాల నుంచి ఆదివాసీ గిరిజనులతో పాటు ఆదివాసీ గిరిజన మహిళలు అమరవీరుల స్తూపం వద్దకు తరలివచ్చారు. లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలనే డిమాండ్‌తో వినతిపత్రం తహసీల్దార్ శివరాజ్‌కు అందించారు. గిరిజనులు జుగాదిరావ్, మెస్రం వెంకట్‌రావ్, కనక హనుమంత్‌రావ్, కోరెంగా సుంకట్‌రావ్, మడావి సుంగు, మడావి భీమ్‌రావ్, కనక తులసీరామ్, కినక జుగాదిరావ్, ముకాడే విష్ణు, గిరే దశరథ్, మరప రాజు, చిక్రమ్ రాము, మహిళలు ఆత్రం భీమ్‌బాయి, తానుబాయి తదితరులు పాల్గొన్నారు.

**నార్నూర్‌లో...**

**నార్నూర్ :** వలస లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని గురువారం ఆదివాసీ సంఘాల నాయకుల ఆధ్వర్యంలో తహసీల్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ స్వరాజ్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఆదివాసీ నాయకులు కిషన్, ఆనందరావు, ప్రభాకర్, మాణిక్‌రావు ఉన్నారు.

## ప్రత్యేక ప్యాకేజీతో నిధులు ఇవ్వాలి

**గుడిహత్నూర్ :** మహారాష్ట్రలోని భీమాకోరేగావ్ సంఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని దాడికి పాల్పడిన వారిపై వెంటనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని మాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు మెట్టు ప్రహ్లాద్ అన్నారు. మండల కేంద్రంలో గురువారం సంఘం క్యాలెండర్‌ను అవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ మాల కులస్తులకు ప్రత్యేక ప్యాకేజీతో నిధులు విడుదల చేసి వారి ప్రగతికి ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. దళితబస్తీ పథకం కింద మాల కులస్తులకు ప్రాధాన్యత ఇచ్చి అర్హులకు సాగు భూమిని పంపిణీ చేయాలన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు సింగరి ఆశోక్, ఊశన్న, మెట్టు సుధాకర్, అనిల్, కోల నరేశ్, రవి, తదితరులు పాల్గొన్నారు.



క్యాలెండర్లు ఆవిష్కరిస్తున్న దృశ్యం

## చట్టాలను గౌరవించాలి

**ఉట్నూర్ డీఎస్పీ వెంకటేశ్**

**ఇంద్రవెల్లి :** ఆదివాసీ గిరిజనులు తమహక్కులు సాధన కోసం చేపడుతున్న ఉద్యమాన్ని పోలీస్ శాఖ అర్థం చేసుకుందని సమాజంలో ప్రతి ఒక్కరూ చట్టాలను గౌరవించాలని ఉట్నూర్ డీఎస్పీ వెంకటేశ్ అన్నారు. అమర వీరుల స్తూపం వద్దకు ఆదివాసీ గిరిజనులు సమావేశం నిర్వహిస్తున్నట్లు విషయాన్ని తెలుకున్న ఉట్నూర్ డీఎస్పీ అక్కడికి చేరుకొని ఆదివాసీ గిరిజనులతో చర్చలు జరిపారు. ప్రాంతంలో భారీ పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎస్సై గంగారామ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎక్సైజ్ పోలీసులకు అవార్డులు



అవార్డులు అందుకున్న ఎక్సైజ్ పోలీసులు

నిర్మల్ క్రైం : జిల్లాలో గుడంబా నియంత్రణకు కృషి చేసిన ఎక్సైజ్ పోలీసులకు గురువారం ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ అకుల్ సబర్వాల్ అవార్డులను అందజేశారు. జిల్లా ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో పని చేస్తున్న ఎస్సై బాలకిషన్, హెడ్ కానిస్టేబుల్ సీహెచ్ సుదాం, భీంరావు అవార్డులను అందుకున్నారు. వీరిని ఎక్సైజ్ సీఐ సంపత్ కృష్ణ అభినందించారు.

## నీలాయిపేట్‌లో 'నేను సైతం'




ర్యాలీ నిర్వహిస్తున్న పోలీసులు

సోన్: రాష్ట్ర డీజీపీ దినేశ్‌రెడ్డి ఆదేశాల మేరకు నిర్మల్ మండలంలోని నీలాయిపేట్ నుంచి అనంతపేట్ రోడ్డు వెంబడి గురువారం రూరల్ ఎస్సై సునీల్‌కుమార్ ఆధ్వర్యంలో 'నేను –సైతం' కార్యక్రమాన్ని నిర్వహించారు. యువజన సంఘాలు, గ్రామస్తులతో కలిసి వివిధ వార్డుల్లో స్వచ్ఛ భారత్ కార్యక్రమం చేపట్టారు. రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ విలాస్‌కుమార్, మేడిపెల్లి అటోస్టాండ్ అధ్యక్షుడు పోశెట్టి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర పరిశీల కమిటీ సభ్యుల పరిశీలన

సోన్: నిర్మల్ మండలంలోని మంజులాపూర్ జడ్పీఎస్‌ఎస్ ఉన్నత పాఠశాలను రాష్ట్ర పరిశీలన కమిటీ సభ్యులు చంద్రశేఖర్, కృష్ణమూర్తి గురువారం పరిశీలించారు. విద్యాబోధన అంశాలపై అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు మంచి విద్యను అందించి విద్య ప్రమాణాలు పెంచేలా చూడాలని సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు పరమేశ్వర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# గుడుంబా రహిత సమాజాన్ని నిర్మిద్దాం

- ఖానాపూర్ ఎమ్మెల్యే అజ్మీరా రేఖానాయక్
- గుడుంబా ఆధారిత కుటుంబాలకు పునరావాసం



కడెంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రేఖానాయక్

కడెం : గుడుంబ రహిత సమాజాన్ని నిర్మిద్దామని, ప్రజలు గుడుంబాకు బానిసలు కాకుండా ఉన్నతమైన జీవనాన్ని పొందాలని ఖానాపూర్ ఎమ్మెల్యే అజ్మీరా రేఖానాయక్ అన్నారు. గురువారం మండలకేంద్రంలో గుడుంబా ఆధారిత కుటుంబానికి అబ్కారీ శాఖ అధికారులు, స్థానిక నాయకులతో కలిసి గుడుంబా ఆధారిత కుటుంబాల పునరావాస పథకంలో భాగంగా కడెంలో జమీల్‌కు రూ. 2 లక్షల ద్వారా ఏర్పాటు చేసుకున్న కిరాణా దుకాణాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ... ప్రజలు గుడుంబాపై ఆధారపడకుండా ఇతర మార్గాల ద్వారా ఉపాధి పొందాలని సూచించారు. గతంలో గుడుంబా అమ్మిన వ్యక్తులను మాన్పించేందుకు ప్రభుత్వం ప్రొహిబిషన్ ఎక్సైజ్‌శాఖ ఆధ్వర్యంలో ప్రోత్సాహకాలు కల్పించడం హర్షణీయమన్నారు. ఇప్పటికే అనేకమంది గుడుంబా తయారీ వదిలి ఇతర పనులు చేసుకుంటున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో అబ్కారీశాఖ ఎస్పీ నాగేంద్ర, కడెం సర్పంచ్ చిట్యాల చిన్నయ్య, ఎంపీటీసీ జాడి గంగాధర్, టీఆర్‌ఎస్ నాయకులు తక్కళ్ల సత్యనారాయణ, భుక్యా బాపురావు, ఆకుల లచ్చన్న, హాశం, నల్లగొండ రాజేశ్వర్ గౌడ్, హాసీబ్ పాల్గొన్నారు.

### రాయితీ విత్తనాలను సద్వినియోగం చేసుకోండి

దస్తురాబాద్ (కడెం) : జాతీయ నూనె గింజలు, ఆయిల్‌ఫాం మిషన్ (ఎన్‌ఎంవోవోపీ)లో భాగంగా వేరుశనగ పంటలు వేసుకున్న రైతులకు రాయితీపై వచ్చిన విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే అజ్మీర రేఖానాయక్ సూచించారు. గురువారం ఆమె దస్తురాబాద్ మండలకేంద్రంలో రైతులకు రాయితీ ఎరువులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... వేరుశనగ వేసుకున్న రైతులకు జిప్సం ఎరువులను రాయితీపై అందజేస్తున్నారన్నారు. రూ. 125కే 50 కిలోల బస్తాలను పంపిణీ ఇస్తున్నారన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎర్రవోతు రాజేందర్, ఏడీఏ ఇబ్రహింహనీఫ్, ఏఈవో సురేశ్, సర్పంచ్ గంగమణి, ఎంపీటీసీ మల్లేశ్‌రెడ్డి, ఉపసర్పంచ్ కమలాకర్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ చుంచు భూమన్న, టీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు రాజునాయక్, నాయకులు తక్కళ్ల సత్యనారాయణ, సిర్ప సంతోష్, రాజేశం, రైతులు తదితరులు పాల్గొన్నారు.



దస్తురాబాద్‌లో రైతులకు ఎరువులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రేఖానాయక్

# 'అంగన్‌వాడీ'ల పనితీరు అగమ్య గోచరం



బజార్‌హత్నూర్‌లో స్టాక్ రిజిస్టర్లను పరిశీలిస్తున్న దృశ్యం

**ఐసీడీఎస్ జిల్లా పర్యవేక్షకురాలు కస్తాల ప్రేమల**

బజార్‌హత్నూర్: అంగన్‌వాడీల పనితీరు అగమ్య గోచరంగా తయారైందని ఐసీడీఎస్ జిల్లా పర్యవేక్షకురాలు కస్తాల ప్రేమల అన్నారు. గురువారం మండలంలోని దిగ్నూర్, భోస్రా, గంగాపూర్, దేగామ, జాతర్ల, రాంనగర్, బజార్‌హత్నూర్‌లోని అంగన్‌వాడీ కేంద్రాలను బోథ్ ఐసీడీఎస్ సీడీపీవో శ్రీలతతో కలిసి ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రంలోని స్టాక్ రిజిస్టర్లను, కేంద్రాల పనితీరును పరిశీలించారు. చాలా కేంద్రాల్లో వంట చేయడం లేదని, గర్భిణులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందివ్వడం లేదన్నారు. దిగ్నూర్, గంగాపూర్, రాంనగర్‌లోని టీచర్లు, సూపర్‌వైజర్లు గైర్హాజరయ్యారని తెలిపారు. కేంద్రాలపై సూపర్‌వైజర్ల పర్యవేక్షణలేదన్నారు. దేగామ సెంటర్‌లోని టీచరు శాశ్వతంగా కేంద్రంలోనే వసతి ఏర్పాటు చేసుకోవడంపై మండిపడ్డారు. స్టాక్ రిజిస్టర్లలో వైట్‌నర్ వాడుతూ కేంద్రాల్లో నిలువ ఉన్న సరుకులకు పొంతనలేకుండా చేస్తున్నారని గుర్తించామన్నారు. ఇది ఇలాగే కొనసాగితే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గైర్హాజరైన టీచర్లకు మెమోలు జారీ చేయడంతో పాటు జీతంలో కోత విధిస్తున్నట్లు సీడీపీవో శ్రీలత చెప్పారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు హేమలత, పుష్ప, జమున,రుక్మాబాయి పాల్గొన్నారు.

## ధ్యానంతో మానసిక ప్రశాంతత



భూమిపూజ చేస్తున్న పూలజీబాబా

ఖానాపూర్: ధ్యానం మనిషికి ప్రశాంతత కల్పిస్తుందని పరమహంస సద్గురు పూలాజీబాబా అన్నారు. గురువారం ఆయన ఖానాపూర్‌లోని రాజీవ్‌నగర్‌లో నిర్మిస్తున్న ధ్యాన మందిరానికి భూమిపూజ చేశారు. మందిర నిర్మాణానికి ఖానాపూర్‌కు చెందిన ఎం. వెంకటమ్మ, ఎం. హరిహర వరప్రసాద్, నర్మదాబాపురావ్ స్థలాన్ని విరాళంగా ఇచ్చారు. ఈ సందర్భంగా పూలాజీబాబా భక్తులను ద్దేశిమచి మాట్లాడారు. మనిషి తనకు తానుగా పతనం అవుతున్నాడన్నారు. ఈ విపత్తు నుండి మనిషి తనను తాను కాపాడుకోవాలంటే దైవచింతన, ధ్యానాన్ని ఆచరించాలని సూచించారు. కార్యక్రమంలో పూలాజీబాబా భక్తులు పాల్గొన్నారు.



పాల్గొన్న భక్తులు, విద్యార్థులు

## సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

ముథోల్ : రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయానికి 24 గంటల నిరంతర విద్యుత్‌ను అందించడంతో బోరిగాంలో తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు, ముథోల్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి చిత్రపటానికి రైతులు, నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు త్రీఫేజ్ సౌకర్యాన్ని 24 గంటలు కల్పించినందుకు రైతులంతా రుణపడి ఉంటారన్నారు. వీటితోపాటు ప్రభుత్వం వచ్చే మే నెల నుంచి రైతులకు ఎకరానికి రూ.8వేల అందజేయడంతో రైతులు మరింత అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో తెలంగాణ జాగృతి అధ్యక్షుడు భోజన్న, జాగృతి మండల యూత్ కన్వీనర్ వెంకటేశ్, నాయకులు కేశన్న, గిరి, పోతన్న, పోశెట్టి, రాజేశ్వర్ రైతులు ఉన్నారు.



కేసీఆర్, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న రైతులు


# NEET MODEL PAPER

For Feedback...
vijetha.nt@gmail.com



విజేత

Nakrekanti Seenaiah
Senior Lecturer
Expert in Neet
Hyderabad





**Continue From Dec 30th (2017)**

24) **(A):** Chloroplast, mitochondria and peroxisomes are not considered as a part of the endomembrane system
**(R):** Function of chloroplast , mitochondria and peroxisomes are not coordinated with ER, golgi complex , lysosomes and vacuoles
1) If both A & R are true and R is the correct explanation of the A
2) If both A & R are true but R is not the correct explanation of the A
3) If A is true , but R is false
4) If both A & R are false

**25) Read the following statements and find out the incorrect statement**
1) Palmitic acid is saturated while arachidonic acid is unsaturated fatty acid
2) Monoglycerides, diglycerides and triglycerides are lipids having both glycerol and fatty acids
3) Saturated fatty acids have one or more C=C double bonds while unsaturated fatty acids are with-out double bonds
4) Fat and oils are differentiated on the basis of melting point

**26) Find the incorrect matching**
1) Essential oils- Lemon grass oil
2) Terpenoids-Monoterpenes , diterpenes
3) Polymeric substances- Rubber, gums, nucleotides
4) Pigments- Carotenoids, anthocyanins

**27) Glycosidic bond is formed between**
1) Carbon and oxygen atoms of two adjacent monosaccharides
2) Carbon and hydrogen atoms of two adjacent monosaccharides
3) Hydrogen and oxygen atoms of two adjacent monosaccharides
4) Two carbon atoms of two adjacent monosaccharides

**28) The key features of metaphase are**
1) Spindle fibers attach to kinetochores of chromosomes
2) Chromosomes are moved to spindle equator and get aligned along metaphase plate
3) Splitting of centromere

**29) Select the correct option**

| II | |
|---|---|
| a) Synapsis | 1) Anaphase-II |
| b) Synthesis of RNA and protein | 2) Zygotene |
| c) Action of enzyme recombinase | 3) G2 – phase |
| d) Centromeres do not separate but chromatids move towards opposite poles | 4) Anaphase -I |
| | 5) Pachyte |

1) a-1,b-2,c-5,d-4
2) a-2,b-3,c-4,d-5
3) a-2,b-1,c-3,d-4
4) a-2,b-3,c-5,d-4

4) Both 1 &2

**30) Meiosis is evolutionary significant because it result in**
1) Genetically similar daughters
2) Four daughter cells
3) Eggs and sperms 4) Recombinations

**31) Once water is absorbed by the root hairs, it can move deeper into root layers by two distinct pathways**
1) One is xylem & second in phloem
2) One is active & second is passive
3) One is apoplast & second is symplast
4) One is tracheid & second is vessel

**32) Nitrification is done in two steps. In first step $NH_3$ is converted into nitrite and in second step nitrite is converted into nitrate by**
1) Nitrosomonas & Nitrococcus respectively
2) Nitrosomonas & Nitrobacter respectively
3) Nitrococcus & Nitrobacter respectively
4) Both 2 & 3

**33) The evidence that during photosynthesis oxygen comes from water**
1) Photosynthetic bacteria employ $H_2S$ & $CO_2$ to form carbohydrates , water and sulphur
2) Isolated illuminated chloroplasts release oxygen if provided with potassium ferrocyanide
3) Isotopic 180 provided as $H_2$ 180 appears as 1802 liberated in photosynthesis
4) All the above

**34) CAM plants do not show photorespiration due to**
1) Keeping stomata closed during day time
2) Using PEP carboxylase
3) Fixing $CO_2$ into organic acid in night and releasing $Co_2$ during day
4) Performing Calvin cycle at night

**35) How many molecules of NADH are produced when four molecules of phosphoglyceraldehyde are converted into four molecules of pyruvate ?**
1) 2 2) 6 3) 8 4) 4

**36) Interfascicular cambium and cork cambium are able to divide and produce cells that once again lose the capacity to divide but mature to perform specific function. This phenomenon is called**
1) Differentiation
2) Dedifferentiation
3) Redifferentiation
4) Heterophylly

**37) Vermiform appendix is part of**
1) Reproductive system
2) Alimentary canal
3) Vascular system
4) Nervous system

**38) Which group of three of following statements ( 1-5) contains all the three statements regarding beriberi ?**
1) A crippling disease prevalent among the native population of Africa
2) A deficiency disease caused by lack of thiamine
3) A nutritional disorder in infants and young children
4) Occurs in those countries where the staple diet is polished rice
5) The symptoms are pain from neuritis, paralysis muscle wasting, progressive oedema, mental deterioration and finally heart failure

A) 2,4,5 B) 1,2,4 c) 1,3,5 D) 2,3,5

**39) Gaseous ( O2 & CO2 ) exchange between alveoli and blood, and blood and tissues takes place by**
A) Simple diffusion
B) Facilitated diffusion
C) active transport
D) All of the above

**40) Match the columns I & II and choose the correct combination from the options given**

| Column I | Column II |
|---|---|
| a) Eosinophils | 1) Involved ininflamma tory reaction |
| b) Basophils | 2) Allergic reactions |
| c) Neutrophils | 3) Responsible for immune response |
| d) Lymphocytes | 4) Phagocytic cells |
| e) Monocytes | 5) Gas transport |

A) a-4,b-5,c-1,d-2,e-3
B )a-2,b-1,c-4,d-3,e-5
C) a-1,b-2,c-3,d-4,e-3
D) a-2,b-1,c-4,d-3,e-4

**41) Match the columns I & II , and choose the correct combination from the options given**

| Column I | Column II |
|---|---|
| a) Superior Vena Cava | p) Carries deoxygenated blood to lungs |
| | q) Carries oxygenated blood from lungs |
| b) Inferior Vena Cava | r) Brings deoxygenated blood from lower parts of body to right atrium |
| c) Pulmonary Artery | |
| | t) Brings deoxygenated blood from upper parts of body into right atrium |
| d) Pulmonary Vein | |

1) a-q,b-t,c-r,d-p 2) a-t,b-p,c-q,d-r
3) a-t,b-r,c-p,d-q 4) a-t,b-p,c-r,d-q

**42) Match the columns**

| **Column I** | **Column II** |
|---|---|
| a) Uremia | 1) Excess of protein level in urine |
| b) Haematuria | 2) Presence of high ketone bodies in urine |
| c) Ketonuria | 3) Presence of blood cells of urine |
| d) Glycosurria | 4) Presence of glucose in urine |
| e) Proteinuria | 5) Presence of excess urea in blood |

A) a-2, b-1,c-3, d-4, e-5
B) a-3, b-5, c-2, d-1, e-4
c) a-5, b-3, c-4, d-2, e-1
D) a-5, b-3, c-2, d-4, e-1

**43) The entire process of response to peripheral nervous stimulation , that occurs involuntarily, i.e without conscious effort or thought and requires the involvement of a part of CNS is called a**
1) Limbic system
2) Sensory reception
3) Reflex arc 4) Reflex action

**44) During transmission of nerve impulse through a nerve fiber , the potential on the inner side of plasma membrane would change**
1) First negative , then positive & continue to be positive
2) First positive, then negative & continue to be negative
3) First positive, then negative & again back to positive
4) First negative , then positive & again back to negative

**45) A pregnant female delivers a baby who suffer from stunted growth, mental retardation low intelligence quotient & abnormal skin. This is the result of**
1) Cancer of the thyroid gland
2) Over secretion of pars distalis
3) Deficiency of iodine in diet
4) Low secretion of growth hormone

**46) The two cells at which pollen grains are discharged are**
1) Larger generative cell & smaller vegetative cell
2) Larger vegetative cell & smaller body cell
3) Smaller vegetative cell & larger body cell
4) Smaller generative cell & larger vegetative cell

**47) Minerals required for the germination of pollen grains on stigma are**
1) Ca, B 2) Mn, Ca
3) N, S 4) Fe, Ca

**48) The chemical complex which controls the chemotropic movement of Pollen tube in style is**
1) K+, salts, amino acids
2) Organic acids , K+
3) Ca,B inositol sugar complex
4) Phenols & lignins

**49) When pollen grains of a flower fall on the stigma of another flower of the same plant, this condition is called**
1) Genetically self-pollination
2) Genetically self-pollination & ecologically cross pollination
3) Ecologically cross-pollination
4) Genetically cross-pollination and ecologically self-pollination

**50) When the body of he ovule , the embryo sac, and the micropyle lie at right angles to the funiculus , the ovule is called**
1) Amphitropous 2) Anatropous
3) Campylotropous 4) Hemianatropous

**51) Umbilical cord suspends embryo in amniotic cavity and is attached to the midgut region of the embryo. In eutherians, this umbilical cord is formed of the stalk of**
1) Yolk sac & amnion
2) Allantois & chorion
3) Yolk sac & chorion
4) Allantois & Yolk sac

**52) Find the incorrect match with respect to increase in the levels of following hormones :**
1) Oxytocin- Uterine contraction during labor
2) Prolactin- Lactation after child birth
3) Progesterone- Uterine contraction
4) Luteinizing hormone- Stimulates ovulation

**Key**

**24) 1 25) 3 26) 3 27) 4 28) 4 29) 4 30) 4 31) 3 32) 4 33) 4 34) 3 35) 4 36) 3 37) 2 38) 1 39) 1 40) 4 41) 3 42) 4 43) 4 44) 4 45) 3 46) 4 47) 1 48) 3 49) 2 50) 4 51) 2 52) 3**



# జొన్నసాగు

# లాభాలు బాగు

**జొన్న.. ఒకప్పుడు తెలంగాణలో సంప్రదాయ పంట. జొన్న రొట్టె, రాగి సంకటి, మక్క గట్కా ఇక్కడి వారి ప్రధాన ఆహారంగా ఉండేది. కాలక్రమేనా వరి సాగు పెరగడం.. చాలా మంది అన్నం తినేందుకే మొగ్గు చూపడంతో రానురాను జొన్నసాగుపై ప్రభావం చూపింది. కానీ, ఇటీవల ప్రజల్లో అవగాహన పెరగడం.. జొన్న, మక్క, గోధుమ, రాగి రొట్టెలు తింటే శరీరానికి అందే పోషకాలతోపాటు, ఆరోగ్యానికి కలిగే లాభాలు తెలియడంతో జనం మళ్లీ రొట్టెలు తినేందుకు ఇష్టపడుతున్నారు. ఇటీవల పెరుగుతున్న అనారోగ్య సమస్యల నుంచి బయట పడేందుకు పౌష్టికాహారం తీసుకోవడం ఎంతో ముఖ్యం. అన్నంతోపాటు రోజూ రొట్టెలను తినడం ద్వారా మంచి ఆరోగ్యాన్ని పొందవచ్చు. ముఖ్యంగా మధుమేహ వ్యాధి గ్రస్తులకు జొన్న రొట్టెతో అధిక లాభాలు ఉన్నాయి. ఇది ఒంట్లో షుగర్ పెరగకుండా చేయడం తోపాటు అధిక పీచుపదార్థం ఉండడంతో తేలికగా జీర్ణం అవుతుంది.**

**- ముథోల్**

- తగ్గుతున్న సాగు విస్తీర్ణం
- పెరుగుతున్న డిమాండ్



**జిల్లాలో** ఇదివరకు జొన్న సాగు జోరుగా ఉండేది. జొన్న సొప్పను రైతులు పశువులకు ఆహారంగా అందించేవారు. దీంతో గతంలో ఎక్కువ శాతం జొన్న పంట సాగయ్యేది. ఇక ప్రతి ఇంట్లో జొన్న రొట్టెలు చేసుకొని తినేవారు. కానీ రోజురోజుకు సాగు విస్తీర్ణం తగ్గిపోతుంది. పెట్టుబడులకు అనుగుణంగా దిగుబడులు రాకపోవడంతో చాలా మంది రైతులు జొన్న సాగుపై దృష్టి సారించడం లేదు. అధిక దిగుబడి ఇచ్చే వంగడాలను అందించడంతోపాటు, ప్రభుత్వం జొన్న పంటలపై అవగాహన కల్పిస్తే ఆ పంట సాగుపై దృష్టి సారించే అవకాశం ఉందని రైతులు అంటున్నారు.

## మార్కెట్‌లో జొన్న రొట్టెలకు భలే గిరాకీ..

మార్కెట్‌లో జొన్న రొట్టెలకు భలే గిరాకీ పెరిగింది. పట్టణాల్లో జొన్నలు లేకపోవడంతో హోటళ్లలో ఒక్క జొన్న రొట్టెకు రూ. 10 నుంచి 15 వరకు విక్రయిస్తున్నారు. కర్రీ పాయింట్లలో రూ. 10 రొట్టె లభిస్తోంది. చాలా మందికి జొన్న రొట్టె చేయడం రాదు. దీంతో వారు హోటళ్లు, కర్రీ పాయింట్లలో జొన్న రొట్టేలను కొనుగోలు చేస్తున్నారు. దీంతో రొట్టెలకు భలే గిరాకీ ఏర్పడింది.



## ఆరోగ్యానికి మేలు..

జొన్న రొట్టెలను ఒకప్పుడు పేద, మధ్య తరగతి ప్రజలు మాత్రమే తీసుకునే వారు. నేడు అన్ని వర్గాల ప్రజలు రొట్టెలను విరివిగా తీసుకుంటున్నారు.
వయస్సు, ప్రాంతంతో పనిలేకుండా చాలా మంది మధుమేహ వ్యాధికి గురవుతున్నారు. ముఖ్యంగా శ్రమజీవుల కంటే ధనికవర్గాల్లో మధుమేహ వ్యాధి కనిపిస్తోంది. జొన్న రొట్టెలను తినాలని డాక్టర్లును సైతం సూచిస్తున్నారు. అతి సులువుగా జీర్ణమయ్యే ఈ జొన్న రొట్టెలు వృద్ధులు, పిల్లలు సైతం ఇష్టపడుతున్నారు.

## పెరుగుతున్న ధరలు..

జొన్న సాగు తగ్గిపోవడంతో జొన్నల ధరలు రోజురోజుకు పెరుగుతున్నాయి. సరైన ఉత్పత్తి లేకపోవడంతో ధరలు అధికంగా పెరగుతున్నాయని వినియోగదారులు అంటున్నారు. గతంలో క్వింటాళ్లకు రూ.1000 నుంచి 1500లోపు వచ్చే జొన్నలు ప్రసుత్తం రూ.3వేల నుంచి రూ.4వేల వరకు మార్కెట్‌లలో విక్రయిస్తున్నారు. ఇదిలాఉండగా అడవి పందుల బెడద, జింకలు, కోతులు ఎక్కువగా నష్టం చేయడంతో రైతులు తక్కువ మొత్తంలో జొన్న పంటలను సాగుచేయాల్సిన దుస్థితి నెలకొంది. జొన్నపంట సాగు విస్తీరణం పెరగాలంటే పందుల బెడదను తొలగించాల్సిన అవరముందని రైతులు పేర్కొంటున్నారు. ప్రసుత్తం జొన్నలు మార్కెట్‌లో దొరకకపోవడంతో పక్కరాష్ట్రమైన మహారాష్ట్ర నుంచి కొనుగోలు చేసి తీసుకురావాల్సిన పరిస్థితి ఉంది.



## జొన్న రొట్టెతోనే ఆరోగ్యానికి మేలు

గ్రామీణ ప్రాంతాల్లో రోజువారి ఆహారంలో జొన్న రొట్టెలను ప్రజలు విరివిరిగా తీసుకుంటారు. పుష్కలమైన పోషకాలతోపాటు ఆరోగ్యాన్ని పెంపొదిండానికి జొన్న రొట్టెలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయి. జొన్న అంబలి చిన్నపిల్లల నుంచి పండు ముసలి వరకు ఎంతో ఇష్టంతో ఆస్వాధిస్తారు. జొన్నలు ఉండే పోషకాలతో శరీరంలోని చక్కెరను స్థిరంగా ఉంచుతుంది. రక్తపోటు, అధిక బరువుతో బాధపడేవారు ప్రతి రోజు తమ ఆహారంలో జొన్నరొట్టెను తీసుకోవాలి.

**- రాజేశ్వర్‌రావు, వైద్యుడు**



## అడవి జంతువుల నుంచి రక్షణ కల్పించాలి

రైతులు సాగుచేసే పెద్ద జొన్న పంటలకు అధికారులు అడవి జంతువుల నుంచి రక్షణ కల్పిస్తే ప్రతి ఒక్కరూ సాగుపై మక్కువ చూపిస్తారు. దీంతో రైతులను అనుకున్న విధంగా లాభాల బాటలో పయనించే అవకాశాలున్నాయి. అధికారులు ఆ విధంగా చర్యలు చేపట్టాలి.

**- తోట్లోల్ల సాయిలు, ముథోల్**





- కృత్రిమ ఎరువులతోనే పంటల సాగు
- ఆహార ధాన్యాలతో పాటు పండ్ల తోటల పెంపకం
- ఆదర్శంగా నిలుస్తున్న యువ రైతు

# సేంద్రియం..
# దిగుబడులు ఘనం

ఇంద్రవెల్లి :

సేంద్రియ ఎరువులతో అన్ని రకాల పంటలను పండిస్తూ ఓ యువరైతు ఆదర్శంగా నిలుస్తున్నాడు. వివిధ రకాల పండ్ల తోటలను సైతం పెంచుతున్న యువ రైతు డోంగ్రే మారుతీ పటేల్ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నాడు. తక్కువ ఖర్చుతో పంటలు సాగు చేస్తూ అధిక లాభాలు గడిస్తున్నాడు. తనకున్న సొంత భూమిలో అన్ని రకాల పండ్ల చెట్లను పెంచుతున్నాడు. వివిధ రకాల పంటలను పండిస్తూ ఆర్థికంగా నిలదొక్కుకుంటున్నాడు. నాలుగైదేళ్లుగా ఆయన సేంద్రియ వ్యవసాయం చేస్తూ మండలంలోనే ఆదర్శంగా నిలుస్తున్నాడు. రెండెకరాల భూమిలో దానిమ్మ, సపోట, నిమ్మ, అరటి, జామ, బొప్పాయి వంటి పండ్ల మొక్కలను నాటాడు. ఆహారధాన్య పంటలతోపాటు కూరగాయలను పండిస్తున్నాడు. దాదాపు పదెకరాల్లో పత్తి, వేరుశనగ, గోధుమ, కంది, మొక్కజొన్న, జొన్న, పసుపు, మెంతి, కొత్తిమీరన, గడ్డి నువ్వులు, ఎల్లిపాయలు, ఉల్లిగడ్డలు వంటి పంటలను పండిస్తున్నాడు.


సాగవుతున్న పసుపు పంట


సపోట, నిమ్మ చెట్లు


పత్తిపంటను చూపుతున్న మారుతీపటేల్


తయారు చేస్తున్న వర్మికంపోస్టు ఎరువులు

## సేంద్రియ ఎరువుల తయారీ..

తన సొంత వ్యవసాయ భూమిలో సేంద్రియ ఎరువుల తయారీ కోసం రెండు వర్మి కంపోస్టు ట్యాంకులను నిర్మించాడు. తక్కువ ఖర్చులతో వర్మికంపోస్టు ఎరువులను తయారు చేస్తున్నాడు. పశువుల పేడతోపాటు వివిధ రకాల చెత్తను అందులో కలిపి సేంద్రియ ఎరువులను తయారు చేస్తున్నాడు. సాగుచేస్తున్న పంటలకు ఈ సేంద్రియ ఎరువులనే వాడుతూ గణనీయమైన లాభాలు గడిస్తున్నాడు. రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించుకుంటున్నాడు.


కొత్తిమీర

# మాస్టర్స్ అథ్లెటిక్స్ అదుర్స్

- తొలిరోజు ఉత్సాహంగా పోటీలు
- క్రీడాకారులకు అన్ని విధాలా ప్రోత్సాహం : వేణుగోపాలాచారి


రన్నింగ్ రేస్‌లో పాల్గొన్న జిల్లా క్రీడాకారుడు

రామకృష్ణాపూర్ : మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్‌లోని ఠాగూర్ స్టేడియంలో 4వ మాస్టర్స్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ పోటీలు గురువారం పండుగలా ప్రారంభమయ్యాయి. జిల్లా మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహించే పోటీలకు హైదరాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, భూపాలపల్లి, మహబూబాబాద్, మేడ్చల్, నల్గొండ, పెద్దపల్లి, సిరిసిల్ల, మెదక్, సంగారెడ్డి, వరంగల్, వరంగల్‌రూరల్, కరీంనగర్, ఆదిలాబాద్, మంచిర్యాల జిల్లా నుంచి సుమారు 600 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఢిల్లీలో అధికార ప్రతినిధి ఎస్.వేణుగోపాలాచారి, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే, జిల్లా మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ చైర్మన్ నల్లాల ఓదెలు, ఎమ్మెల్సీ పురాణం సతీశ్, బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. రామకృష్ణాపూర్ 4వ రాష్ట్రస్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీలు నిర్వహిస్తుండడంతో మండల ప్రజలు, క్రీడాభిమానులు, యువకులు తరలివచ్చారు.


మార్చ్ ఫాస్ట్‌లో గౌరవ వందనం స్వీకరిస్తున్న ఢిల్లీలో అధికార ప్రతినిధి వేణుగోపాలాచారి, విప్ ఓదెలు


క్రీడా కారిణులకు మెడల్స్ అందజేస్తున్న వేణుగోపాలాచారి, విప్ ఓదెలు, ఎమ్మెల్సీ సతీశ్‌కుమార్, ఎమ్మెల్యే చిన్నయ్య

**ఉదా:** $A = \{1, 2, 3, 4\}, n = 3$

A ఉపసమితుల సంఖ్య $= \{\emptyset, \{1\}, \{2\}, \{3\}, \{1, 2\}, \{2, 3\}, \{1, 3\}, \{1, 2, 3\}\}$

A శూన్యేతర ఉపసమితుల సంఖ్య $= 2^n-1 = 2^3-1 = 7$

A క్రమోప సమితుల సంఖ్య $= 2^n-1 = 2^3-1= 7$

A శూన్యేతర క్రమోపసమితుల సంఖ్య $= 2^n-2 = 2^3-2 = 6$

**8. ఘాత సమితి**

A అనే సమితి ఉపసమితులు మూలకాలుగా కలిగిన సమితిని A ఘాత సమితి అంటారు. దీనిని P(A)తో సూచిస్తారు.

**ఉదా:**

$A = \{1, 2\}$

ఉపసమితుల సంఖ్య $=\{\emptyset , \{1\}, \{2\},\{1, 2\}\}$

$P(A) = \{\emptyset, \{1\}, \{2\}, \{1, 2\},$

**గమనిక:** $n(A) = x$ అయితే $[n(P(A))] = 2^x$

**ఉదా:**

$n(A) = 2$ అయితే $[n(P(A))] = 2^2 = 4$

ఉపసమితుల సంఖ్య అన్నా, ఘాత సమితుల సంఖ్య అన్నా ఒకటే.

For Feedback...
vijetha.nt@gmail.com

# విజేత

# తుల్యసమితులు అన్ని సమ సమితులేనా?

## సమితులు-సంబంధాలు

బీవీ రమణ
డైరెక్టర్
ఏకేఆర్ స్టడీ సర్కిల్,
తాండూరు, వికారాబాద్
9441022571



- సమితులు అనే భావనను అభివృద్ధిపరిచిన జర్మన్ శాస్త్రవేత్త 'జార్జ్ కాంటర్'.
- జార్జ్‌కాంటర్‌ను 'సమితి శాస్త్ర పితామహుడు' అంటారు.

**సమితి**

సునర్వచిత వస్తువుల సముదాయాన్ని సమితి అంటారు. ఇక్కడ వస్తువులు అంటే అంకెలు, అక్షరాలు, వ్యక్తులు కావచ్చు.

- సమితిలోని వస్తువులను 'కామా'లతో వేరుపరుస్తూ { } అనే కుండలీకరణం మధ్యలో ఉంచాలి.
- సమితులను సూచించడానికి సాధారణంగా A, B, C మొదలైన గుర్తులను ఉపయోగించాలి.

**గమనిక:** ఒక సమితిలో ఒక వస్తువు ఒకటి కంటే ఎక్కువ సార్లు పునరావృతమైతే అట్టి వస్తువులను ఒకేసారి గుణించాలి.

**ఉదా:**

$A= \{2, 4, 6, 8\}$

$K= \{a, e, i, o, u\}$

R= {O.Uలో పనిచేసే గణితశాస్త్ర అధ్యాపకులు}

**1. కింది వాటిలో ఏది సమితి?**

ఎ. ఒక తరగతిగదిలోని తెలివైన విద్యార్థులు
బి. కొన్ని వాస్తవ సంఖ్యలు
సి. ఇండియాలోని అందమైన యువకులు
డి. తెలంగాణ గుండా ప్రవహిస్తున్న నదులు

**సమాధానం: డి**

**సమితులలో రకాలు (రూపాన్ని బట్టి)**

**1. జాబితా రూపం/రోస్టర్ రూపం**

- సమితులలోని మూలకాలను ',' లతో వేరుపరుస్తూ { , } అనే కుండలీకరణం మధ్యలో ఉంచుతారు.

**ఉదా:**

ఆంగ్ల భాషలోని అచ్చుల సమితిని జాబితా రూపంలో కింది విధంగా రాయవచ్చు.

$A= \{a, e, i, o, u\}$ – జాబితా రూపం/ రోస్టర్ రూపం

$N = \{1, 2, 3, 4, .......\}$ – జాబితా రూపం

**2. లాక్షణిక రూపం/ నిర్మాణ రూపం**

- సమితిలోని మూలకాల మధ్యగల సామాన్య ధర్మం ఆధారంగా రాయడం జరుగుతుంది.

**ఉదా:**

$A= \{a, e, i, o, u\}$ – జాబితా రూపం

A= {x/x అనేది ఆంగ్ల భాషలోని అచ్చు} – లాక్షణికరూపం

$N = \{1, 2, 3, 4, .......\}$

N= {x/xఅనేది ఒక సహజ సంఖ్య}

**సంకేతాలు:**

- ε అనే గుర్తును 'చెందును' (belongs to) అనే అర్థాన్ని సూచించుటకు వాడుతారు.
- ∉ అనే గుర్తును 'చెందదు' అనే అర్థాన్ని సూచించడానికి వాడుతారు.

**ఉదా:** $X =\{1,2,3,4,5\}$

3 అనే మూలకం X అనే సమితిలో ఉంది. దీనిని గుర్తుపరంగా $3 \varepsilon X$ గా రాస్తాం.

3 అనే మూలకం X అనే సమితిలో లేదు. కాబట్టి దీనిని గుర్తు పరంగా $6 \notin X$ గా రాస్తాం.

**సమితులలో రకాలు – (మూలకాలను బట్టి)**

**1. పరిమిత సమితి**

- ఒక సమితిలోని మూలకాల సంఖ్య పరిమితమైతే దానిని పరిమిత సమితి అంటారు.

**ఉదా:** కింది వాటిలో ఏది పరిమిత సమితి?

ఎ. $A= \{x/x \varepsilon Z, x^2 < 30\}$




బి. $K= \{x/x \varepsilon R, x^2 =1\}$
సి. $R= \{x/x \varepsilon N, x+1=2\}$
డి. పైవన్నీ

**సమాధానం: డి**

**2. అపరిమిత సమితి**

- ఒక సమితిలోని మూలకాల సంఖ్య అపరిమితమైతే ఆ సమితిని అపరిమిత సమితి అంటారు.

**ఉదా:**

$N =\{1,2,3,4, ......\}$

$Z = \{.......-3, -2, -1, 0, 1, 2, 3, .......\}$

$W = \{0, 1, 2, 3, ........\}$

**3. శూన్య సమితి**

- మూలకాలు లేని సమితిని శూన్య సమితి అంటారు. దీనిని ∅, { } లతో సూచిస్తారు.

**ఉదా:**

**1. కింది వాటిలో శూన్యసమితిని గుర్తించండి?**

ఎ. $\{\emptyset\}$ బి. $\{0\}$ సి. ∅ డి. పైవన్నీ

**2. కింది వాటిలో శూన్యసమితిని గుర్తించండి?**

ఎ. A = {పదవ తరగతి ఫెయిలై ఇంటర్ చదివే విద్యార్థులు}
బి. K = {బాలికల కళాశాలలో చదివే బాలురుల సముదాయం}
సి. $R= \{x/x \varepsilon N, x+2=2\}$
డి. పైవన్నీ

**సమాధానాలు: 1-డి, 2-డి**

### కొన్ని ప్రత్యేక సమితులు

**1. ఏక మూలక సమితి**

- ఒక సమితిలో ఒకే ఒక మూలకం ఉన్న అట్టి సమితిని ఏక మూలక సమితి అంటారు.

**ఉదా:** కింది వాటిలో ఏది ఏక మూలక సమితి.

ఎ. A = {భారతదేశ మహిళా రాష్ట్రపతుల సముదాయం} లేదా {ప్రతిభాపాటిల్}
బి. K = {సరి ప్రధాన సంఖ్యల సముదాయం} లేదా $\{0\}$
సి. $R= \{x/x \varepsilon N, x^2=4\}$
డి. పైవన్నీ

**సమాధానం:డి**

**2. విశ్వసమితి**

- ఒక ప్రత్యేక సందర్భంలో మూలకాలన్నింటిని కలిగిన సమితిని విశ్వసమితి అంటారు. దీనిని Ω లేదా μ లతో సూచిస్తారు.

**ఉదా:** μ= {10లోపు ప్రధాన సంఖ్యలను కలిగిన సమితి}

A = {2} = {సరిప్రధాన సంఖ్యల సమితి}

**3. సమ సమితులు**

- A సమితిలోని మూలకాలన్నీ B సమితిలో ఉంటూ, B సమితిలోని మూలకాలన్నీ A సమితిలో ఉంటే A, B లను సమ సమితులు అంటారు.

A, Bలు సమ సమితులైతే A=B అని రాస్తారు.

**ఉదా-1:**

A= {x/x అనేది follow అనే మాటలోని అక్షరం}

B= {x/x అనేది wolf అనే మాటలోని అక్షరం}

$C= \{f,o,w,l\}$ లలో సమసమితులు [c]

**వివరణ**

- జాబితారూపం $A = \{f, o, l, w\}$
- జాబితారూపం $B = \{w, o, l, f\}$
- జాబితారూపం $C = \{f,o,w,l\}$

A = B = C లు సమ సమితులు అవుతాయి.

**ఉదా-2:**

$E = \{a, e, i, o, u\}$

F = {ఆంగ్లభాషలోని అచ్చులు}

**వివరణ**

$E = \{a, e, i, o, u\}, F = \{a, e, i, o, u\}$

E=F లు సమ సమితులు.

### సమితుల కార్డినల్ సంఖ్య

- ఒక సమితిలోని మూలకాల సంఖ్యను ఆ సమితి కార్డినల్ సంఖ్య అంటారు.
- A సమితిలోని మూలకాల సంఖ్యను n(A)తో సూచిస్తారు.

**ఉదా:** $A = \{1, 2, 3, 4\}$ అయితే $n(A) =4$

1. $K = \{1, 2, 2, 3, 3, 4\}$ **అయితే** $n(A) =?$

**సమాధానం:** $K = \{1, 2, 3, 4\} = n(A) =4$

2. $R= \{x/x \varepsilon \text{ mathematics}\}$ అయితే $n(A) =8$

**ప్రశ్నలు**

1. $n(\emptyset) =$

ఎ. 0 బి. 1 సి. ∅ డి. చెప్పలేం

**సమాధానం: ఎ**

2. $V= \{X/X \varepsilon Q, 0<X<2\}$ **అయితే** $n(V) =?$

**సమాధానం:** $n(V) = \infty$

Reason: రెండు అకరణీయ సంఖ్యల మధ్య అనంతమైన అకరణీయ సంఖ్యలు ఉంటాయి.

**ప్రశ్నలు**

1. $B = \{X/X \varepsilon N, X+4 = 2\}$ **అయితే** $n(B) =$

ఎ. 1 బి. 0 సి. ∅ డి. చెప్పలేం

**సమాధానం: బి**

**వివరణ**

$x+4 = 4 \quad N = \{1, 2, 3, .....\}$

$0+4 = 4$ but $0 \notin N$

$n(B) = 0$

2. $C = \{X/X \varepsilon W, X+4 = 4\}$ **అయితే** $n(C) =$

ఎ. 1 బి. 0 సి. ∅ డి. చెప్పలేం

**సమాధానం: ఎ**

**వివరణ**

$x+4 = 4$

$0+4 = 4$ so that $0 \varepsilon N$

$w = \{0, 1, 2, 3 .... ....\}$

$n(c) = 1$

3. $F = \{X/X \varepsilon IR, X2 = 1\}$ **అయితే** $n(F) =$

ఎ. 1 బి. 2 సి. 0 డి. ∞

**సమాధానం: బి**

**వివరణ**

$F = \{x/x \varepsilon IR, x2 = 1\}$ – లాక్షణిక రూపం

$1 \varepsilon IR , 12 = 1 ; -1 \varepsilon IR, (-1)2 = 1$

$F = \{1, -1\}$

$n(F) = 2$

**4. తుల్య సమితులు**

- A, B అనే రెండు పరిమిత సమితులలో మూలకాల సంఖ్య సమానమైతే వాటిని తుల్య సమితులు అంటారు.
- అంటే A, B ల మధ్య అన్వేక సాదృశ్యం ఉండాలి.
- A, B లు తుల్య సమితులైతే గుర్తు పరంగా A<———>B లేదా (A~B) తో సూచిస్తారు.

**ఉదా:** $A = \{1, 2, 3, 4\}, B = \{a,b,c,d\}$ అయితే $n(A)=4, n(B) = 4$

- $n(A)= n(B)$
- కావున A, Bలు తుల్య సమితులు.

A<———>B

**గమనిక:**

- సమ సమితులన్నీ తుల్య సమితులు. కానీ తుల్యసమితులు సమ సమితులు కానవసరం లేదు.

**5. ఉప సమితి**

- B సమితిలో ఉన్న ప్రతి మూలకం A సమితిలో ఉంటే B అనేది Aకు ఉపసమితి అవుతుంది.
- దీనిని గుర్తు పరంగా $B \subset A$

**ఉదా:**

1. $A = \{1, 2, 3, 4,5, 6\}, B = \{2, 4, 6\}$
   $B \subset A$ అవుతుంది.
2. $B = \{2, 4, 6\}, B = \{2, 4, 6\}$
   $B \subset A$

**గమనిక:**

1. ప్రతి సమితి దానికదే ఉప సమితి.
   $A \subset A$ (పరావర్తన ధర్మం)
2. శూన్య సమితి ప్రతి సమితికి ఉపసమితి.

**6. క్రమోప సమితి**

- $B \subset A, B \neq A$ అయితే Bను Aకు క్రమోప సమితి అంటారు.

**ఉదా:**

$A = \{1, 2, 3, 4,5, 6\}, B = \{1, 3, 5\}$

$B \subset A, B \neq A$

**7. ఉన్నత సమితి**

- B సమితి Aకు క్రమోపసమితి అయితే A సమితిని Bకి ఉన్నత సమితి అంటారు. దీనిని గుర్తుపరంగా $A \supset B$ అని రాస్తారు.

**ఉదా:**

1. $A = \{1, 2, 3, 4\}, B = \{1, 2, 3\}$
   $B \supset A, B \neq A$
   B, Aకు క్రమోప సమితి.
   A, Bకు ఉన్నత సమితి. $A \supset B$
2. $A = \{1, 2, 3, 4\}, B = \{1, 2, 3, 4\}$
   $B \subset A, B=A$
   B, Aకు క్రమోప సమితి కాదు, ఉన్నత సమితి కాదు.

**గమనిక:**

1. $A \subset B, B \subset A$ అయితే A=B అవుతుంది. దీనినే ప్రతిసౌష్టవ ధర్మం అంటారు.
2. $A \subset B, B \subset C$ అయితే $A \subset C$ అవుతుంది. దీనిని సంక్రమణ ధర్మం అంటారు.
3. A సమితిలోని మూలకాల సంఖ్య n అయితే.

i. ఉపసమితుల సంఖ్య $=2^n$
ii. శూన్యేతర ఉపసమితుల సంఖ్య $= 2^n-1$
iii. క్రమోప సమితుల సంఖ్య $= 2^n-1$
iv. శూన్యేతర క్రమోపసమితుల సంఖ్య $= 2^n-2$

# ఆదిలాబాద్

ntnews.com ntadilabad.com

## శనగలో సస్యరక్షణ చర్యలు పాటించాలి

జైనథ్ : రైతులు శనగ పంటలో సస్యరక్షణ చర్యలను పాటించాలని ఏఈవో తౌసిప్ సూచించారు. మండలంలోని పెండల్‌వాడలో శనగ పంట సాగు విధానంపై రైతులకు గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శనగ పంట పూత, కాత ఉన్నందున పురుగుల ఉధృతి అధికమైతే వాటిని ఏరివేసి నాశనం చేయాలని సూచించారు. రైతులు ఈ పంటకు రసాయన ఎరువులు ఎక్కువగా వాడొద్దన్నారు. పురుగు ఉధృతిని నివారించేందుకు క్లోరిఫైరిపాస్ 2.5ఎంఎల్‌తో పాటు క్వినాల్ పాస్ 2ఎంఎల్‌ను నీటిలో కలిపి పిచికారీ చేయాలని సూచించారు. అనంతరం శనగ పంట సాగు విధానంపై అవగాహన కల్పించారు. ఆయన వెంట రైతులు ఉన్నారు.

## రేషన్ సరుకులు సక్రమంగా అందించాలి



డీలర్లను ఉద్దేశించి మాట్లాడుతున్న తహసీల్దార్ ప్రభాకర్

జైనథ్ : డీలర్లు రేషన్ సరుకులను ప్రతి నెలా సక్రమంగా అందించాలని తహసీల్దార్ ప్రభాకర్ సూచించారు. మండల కేంద్రంలో రేషన్ డీలర్లతో డీటీ ఎన్‌ఫోర్స్‌మెంట్ గజానన్‌తో కలిసి గురువారం సమావేశం నిర్వహించారు. ఇక నుంచి వేయింగ్ మిషన్ల ద్వారా సరుకులను రేషన్ దారులకు వేలి ముద్ర తీసుకొని అందించాలని సూచించారు. వేయింగ్ మిషన్ ద్వారా వచ్చిన సరుకులు వెంటనే షాపులకు పంపిణీ చేయాలని డీలర్లు కోరారు. మండల కేంద్రంలో వేబ్రిడ్జి (ధర్మ కాంట) ఏర్పాటు చేయాలని సంబంధిత సివిల్ సప్లయ్ అధికారులు కోరారు. బేల, జైనథ్ మండలాల్లో 63 షాపులు ఉన్నాయని, సకాలంలో సరుకులు అందేలా చూస్తామని తెలిపారు. కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ సమీర్ హైమద్, గిర్దావర్ సుదర్శన్‌తో పాటు వివిధ గ్రామాల నుంచి వచ్చిన రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

## భూమి పంపిణీ చేయాలని వినతి



వినతిపత్రం అందజేస్తున్న నిరాల గ్రామ గిరిజనులు

జైనథ్ : దళిత బస్తీ పథకం మాదిరిగా గిరిజనులకు కూడా మూడెకరాల భూమిని పంపిణీ చేయాలని నిరాల గ్రామ గిరిజనులు కోరారు. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తల్లెల చంద్రయ్యతో కలిసి తహసీల్దార్ ప్రభాకర్‌కు గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా చంద్రయ్య మాట్లాడుతూ.. మంత్రి జోగురామన్న కృషితో దళితబస్తీ మాదిరిగా భూమిలేని గిరిజనులకు మూడెకరాల భూమి కోసం సీఎం కేసీఆర్‌తో మాట్లాడి జీవో మంజూరు చేయించినట్లు తెలిపారు. కాగా.. మండలంలోని భూమిలేని ఎస్టీ కులానికి చెందిన గిరిజనులు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. సర్పంచి సురేశ్, గిరిజన నాయకుడు జనార్దన్, గూడ సర్పంచి రమేశ్, రవీందర్, మహిళలు పాల్గొన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### బల్దియా కమిషనర్ మారుతీ ప్రసాద్



గులాబీ పువ్వు ఇచ్చి అవగాహన కల్పిస్తున్న బల్దియా సిబ్బంది

**తెలంగాణచౌక్ :**

పట్టణ ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ కమిషనర్ మారుతీ ప్రసాద్ కోరారు. పట్టణంలోని 32వ వార్డులో బల్దియా ఆధ్వర్యంలో స్వచ్ఛ సర్వేక్షన్–2018లో భాగంగా పారిశుధ్య నిర్మూలన, స్వచ్ఛతపై గురువారం అవగాహన ర్యాలీ చేపట్టారు. ఇంటింటికీ తిరిగి మహిళలకు గులాబీలను అందించి స్వచ్ఛతపై వివరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. స్వచ్ఛ సర్వేక్షన్‌లో భాగంగా ప్రతి సంవత్సరం కేంద్ర ప్రభుత్వం మున్సిపాలిటీలకు ర్యాంకులు ప్రకటిస్తోందన్నారు. పట్టణంలో ఈనెల 8న కేంద్ర బృందం పర్యటిస్తుందని తెలిపారు. క్షేత్రస్థాయికి వెళ్లి ప్రజలకు పారిశుధ్యంపై పలు ప్రశ్నలు వేసి స్థితిగతులను పరిశీలిస్తారని అన్నారు. మరుగుదొడ్ల వినియోగం, చెత్త తరలింపు, ప్రజల భాగస్వామ్యం, సిటిజన్ బడ్డీ యాప్ వినియోగం తదితర విషయాలపై ప్రజలకు ఏ మేరకు అవగాహన ఉందో అడిగి తెలుసుకుంటారన్నారు. ప్రజలు ఇచ్చిన ఫీడ్ బ్యాక్ ఆధారంగా పట్టణానికి దేశ స్థాయిలో ర్యాంకు ప్రకటిస్తారని తెలిపారు. వార్డు కౌన్సిలర్లు, మెప్మా, ఐకేపీ సిబ్బంది సహకారంతో ప్రతిరోజూ కాలనీల్లో తిరుగుతూ ప్రజలను చైతన్యవంతం చేస్తున్నామన్నారు. పాఠశాల విద్యార్థులతో ర్యాలీలు చేపట్టి పారిశుధ్యంపై వివరించామని తెలిపారు. కొందరు మరుగుదొడ్లు నిర్మించుకున్నా మల విసర్జనకు బహిరంగ ప్రదేశాలకు వెళ్తున్నారని, బయటకు వెళ్లకుండా మరుగుదొడ్లను వినియోగించుకోవాలని సూచించారు. పబ్లిక్ టాయిలెట్లను పరిశుభ్రంగా ఉంచేందుకు కార్మికులను నియమించామన్నారు. మరుగుదొడ్లు లేని వారు ఉంటే దరఖాస్తు చేసుకున్న వెంటనే అప్రూవల్ చేస్తున్నామని తెలిపారు. గతేడాది బల్దియాకు 195 ర్యాంకు వచ్చిందని ఆయన తెలిపారు. ఈ సంవత్సరం మెరుగైన ర్యాంకు సాధించేందుకు కృషి చేస్తున్నామన్నారు. పట్టణ ప్రజలు పారిశుధ్య నిర్వహణలో సహకరించాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్ గెడాం కవిత, ఆర్ఐ వెంకటేశ్, సీవో గంగన్న, సిబ్బంది సునీత, పండరి, పన్నాలాల్ తదితరులు పాల్గొన్నారు.

## వైద్య శిబిరానికి స్పందన




బేల : మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్, స్థానిక పీహెచ్‌సీ ఆధ్వర్యంలో గురువారం బాలికల ఆరోగ్య సంరక్షణ సదస్సు, ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. విద్యార్థులకు వివిధ వైద్య పరీక్షలు చేసిన అనంతరం ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిత్య జీవితంలో బాలికలు ఎదుర్కొనే ఆరోగ్య, వైద్య సమస్యలపై బేల పీహెచ్‌సీ వైద్యురాలు విజయ భార్గవి అవగాహన కల్పించారు. విలువైన సూచనలు, సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సూర్య ప్రకాశ్, ఎన్ఎస్ఎస్ పీవో గోక రూపేందర్‌రెడ్డి, ఏఎన్ఎం లలిత, ఆరోగ్య మిత్ర రేఖ, అధ్యాపకురాలు రామాంజని, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థినులకు మందులు అందజేస్తున్న వైద్య సిబ్బంది

## లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలి



మావల తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఆదివాసీలు

ఎదులాపురం : రాష్ట్రంలో ఉన్న లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ నాయకుల డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని ఆదిలాబాద్ రూరల్, మావల తహసీల్దార్లకు గురువారం వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ.. రాష్ట్రంలో లంబాడా సామాజిక వర్గ కులానికి చట్ట బద్ధత లేదని, ఎస్టీ గుర్తింపు హోదాని రద్దు చేయాలన్నారు. లేదంటే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం ఆదివాసీలకు సంబంధించిన జీవో కాపీ జిరాక్స్‌ను తహసీల్దార్‌కు అందజేశారు. కార్యక్రమంలో ఆదివాసీ నాయకులు దుర్వ గణేశ్, కొడప నగేశ్, జంగు పటేల్, రాహుల్, కేశవ్, దేవ్‌రావు, శ్రీను, శివ తదితరులు పాల్గొన్నారు.

**జైనథ్‌లో..**

జైనథ్ : లంబాడాలు, సుగాలీలు, బంజారాలకు ఎస్టీ ధ్రువీకరణ పత్రాలను నిలిపి వేయాలని తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుర్సంగే తానాజీ గురువారం తహసీల్దార్ ప్రభాకర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లంబాడాలు తెలంగాణ రాష్ట్రంలో ఎస్టీలుగా చెలామణి అవుతున్నారని తెలిపారు. దీంతో ఆదిమ గిరిజనులు అన్ని రంగాల్లో వెనుకబడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం 80 పేజీలకు సంబంధించిన జీవో కాపీలను తహసీల్దార్‌కు అందజేశారు. కార్యక్రమంలో గిరిజన మోర్చా అధ్యక్షుడు ఉద్దె కిష్టు, ఆదివాసీ నాయకులు పెందూర్ మోహన్, పెందూర్ భరత్, మేస్రం రాంచందర్, ఆర్క భీంరావు, కినక సత్యనారాయణ, ఉమ్ర ఆనంద్‌రావు, నైతం సోము, పర్చకే శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

**బేలలో..**

బేల : రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా అధికారులు చేసిన తప్పిదాలను గుర్తించి లంబాడా, సుగాలి, లంబాడీ, బంజారాలకు ఎస్టీ కుల, ఏజెన్సీ ధ్రువీకరణ పత్రాలను ఇవ్వొద్దని ఆదివాసీ గిరిజన పరిషత్ మండల అధ్యక్షుడు ఆడె శంకర్, ప్రధాన కార్యదర్శి పూసం రాజేశ్వర్ అన్నారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ ఠాకూర్ నందకిశోర్‌కు గురువారం వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఆదివాసీ నాయకులు ఆడ సంతోష్, తుడుం దెబ్బ అధ్యక్షుడు సలాం దేవ్‌రావు, కోలాం సంఘం అధ్యక్షుడు పరశురాం, కుంజరాం, గిరిజన సంఘం అధ్యక్షుడు కొరంగే శ్యాంరావు తదితరులు పాల్గొన్నారు.

## భీమాకోరేగావ్ ఘటనలో బాధ్యులను కఠినంగా శిక్షించాలి



నినాదాలు చేస్తున్న దళిత సంఘాల నాయకులు

**ఆదిలాబాద్ అర్బన్, నమస్తే తెలంగాణ, జైనథ్, బేల** : మహారాష్ట్రలోని పూణే జిల్లా భీమాకోరేగావ్‌లో చోటు చేసుకున్న ఘటన నేపథ్యంలో దళిత సంఘాల నాయకులు గురువారం నిర్వహించిన బంద్ ప్రశాంతంగా ముగిసింది. దళిత సంఘాల నాయకులు పట్టణంలో బైక్ ర్యాలీలను నిర్వహిస్తూ వ్యాపార సముదాయాలు, పాఠశాలలను మూసివేయించారు. ఈ సందర్భంగా భారతీయ బౌద్ధ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రత్నజాడే ప్రజ్ఞ కుమార్ మాట్లాడుతూ.. భీమాకోరేగావ్ ఘటనకు కారకులైన వారిని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ మెమోరియల్ జిల్లా అధ్యక్షుడు రామచంద్ర మహాత్మే, గంగారాం బోర్కర్, సమత సైనిక్ దళ్ రాష్ట్ర అధ్యక్షుడు దీపక్ వాగ్మారే, కమలాబాయి, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు పతిహార ప్రభాకర్, కోకనే రాంకిషన్, సందీప్, దయానంద్ గైక్వాడ్, కౌన్సిలర్ సైలేందర్ వాగ్మారే, రాజు మస్కే, తుల్జాపూర్ శోభ, సునంద పవర్, అనితబాయి, పలువురు దళిత సంఘాల నాయకులు ఉన్నారు.

జైనథ్‌లో దళిత సంఘాల నాయకులు దయాకర్, చిన్నన్న, మనోజ్, భీంరావు, ప్రకాశ్‌తో పాటు ఆయా దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

బేలలో బహుజన సమాజ్ పార్టీ నాయకుడు కామ్లే సుబోద్, అంబేద్కర్ యూత్ నాయకులు గజానన్, అజయ్, మిలింద్ తదితరులు పాల్గొన్నారు.

# సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలి

**భైంసారూరల్ :**
ఎన్ఎస్ఎస్ వలంటీర్లు సే వా దృక్పథాన్ని అలవర్చుకోవాలని ముథోల్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి అన్నారు. గోపాల్‌రావు పటేల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో మండలంలోని ఎగ్గాం గ్రామంలో నిర్వహిస్తున్న శీతాకాల శిబిరం గురువారం ముగిసింది. కార్య క్రమానికి ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో ఎన్ఎస్ఎస్ వలంటీర్లు గ్రామంలో వివిధ అవగాహన కార్యక్రమాలు చేపట్టి ప్రజల్లో మార్పు తీసుకురావడానికి కృషి చేయడం అభినందనీయం అన్నారు. ఇంకుడు గుంతలు, మరుగుదొడ్లు, నీటి వృథా పోనివ్వ కుండా చర్యలు చేపట్టేలా గ్రామస్తులకు అవగా హన కల్పించడం విశేషమన్నారు.

కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రఘు నాథ్, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ శివనాగశ్రీను, సర్పంచ్ నవీన, ఎంపీటీసీ రాజుబాయి, టీఆర్ ఎస్ మండల అధ్యక్షుడు సంజీవ్‌రెడ్డి, అధ్యాప కులు దండు స్వామి, రాజీరు, దాస్, సుధాకర్, పిండిగ శ్రీనివాస్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధి కారి రవికుమార్, పాఠశాల ప్రధానోపాధ్యా యుడు చంద్రకాంత్ పటేల్ తదితరులు పాల్గొ న్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి

# మండల అభివృద్ధికి ప్రత్యేక కృషి

**లోకేశ్వరం :** మండ లంలో ఉన్న సమస్యలను దశల వారీగా పరిష్కరించి అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక కృషి చేస్తానని ముథోల్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి అన్నారు. మండల పరి షత్ కార్యాలయం లో గురువారం కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లా డుతూ.. ప్రభుత్వం పేదింటి ఆడపిల్లలకు ఈ పథకం ద్వారా అండగా నిలుస్తోం దన్నారు. రానున్న రోజుల్లో కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ పథకాల బడ్జెట్‌ను పెంచేందుకు అవకాశముందన్నారు. అలాగే వచ్చే బడ్జెట్‌లో అర్లి ఎక్స్‌రోడ్ నుంచి ముథోల్ వరకు డబుల్ రోడ్ పనులతో పాటు అర్లి వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామన్నారు. మజీద్ ఇమామ్‌లకు చెక్కులను పంపిణీ చేశారు. మోడెం గ్రామానికి చెందిన రమేశ్ అనే వ్యక్తికి మంజూరైన రూ. 36వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ కుంటాల లక్ష్మీ, ఆత్మ కమిటీ చైర్మన్ రవీందర్‌రావు, సర్పం చులు రాజేశ్వర్, దడిగే రాజేశ్వర్, ఎంపీటీసీలు కండెల అశోక్, తహసీల్దార్ లోకేశ్వర్‌రావు, ఎంపీడీవో మోహన్‌రెడ్డి, నాయకులు మెండే శ్రీధర్, సురేశ్‌బాబు, సాగర్, సాయన్న, శంకర్‌గౌడ్, భీంరావు, గంగాధర్, ఆయా గ్రామాల ప్రజాప్ర తినిధులు, నాయకులు పాల్గొన్నారు.


చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి

## 12న ముగ్గుల పోటీలు

**భైంసా, నమస్తే తెలంగాణ :** సంక్రాంతి పండుగను పురస్కరించుకొని అనసూయ పవార్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ నెల 12న పట్టణంలోని నర్సింహా కల్యాణ మండపంలో ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు ట్రస్ట్ ప్రతినిధి చొండి రాజేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ముగ్గుల పోటీల్లో విద్యార్థినీ, గృహిణిలు పాల్గొనేందుకు అవకాశం కల్పించడం జరిగింద న్నారు. ప్రథమ బహుమతి రూ. 5100, ద్వితీయ బహుమతి రూ. 4100, తృతీయ బహుమతి 3100 అందించనున్నట్లు పేర్కొన్నారు. ఈ నెల 10వ తేదిలోపు 9951123394 నంబర్‌కు కాల్ చేసి పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. బహుమతులను ట్రస్ట్ చైర్మన్ రామారావు పటేల్ చేతుల మీదుగా అందజేయడం జరుగుతుందన్నారు.

## నేడు మొగిలిలో బోనాల పండుగ

**తానూర్ :** మండలంలోని మొగిలి గ్రామంలో ఉన్న మహాలక్ష్మి ఆల యంలో శుక్రవారం బోనాల పండుగ గ్రామస్తులు తెలిపారు. ఆలయ వార్షి కోత్సవం పురస్కరించుకొని రెండు రోజుల పాటు ప్రత్యేక పూజలు జరు గుతాయని పేర్కొన్నారు. శనివారం గ్రామంలో జాతర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జాతర సందర్భంగా కుస్తీ పోటీలు నిర్వహిస్తున్నామని, మల్ల యోధులకు బహుమతులు ప్రదానం చేస్తామని గ్రామస్తులు తెలిపారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ


బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న రమాదేవి

**కుంటాల :** మండలంలోని సూర్యాపూర్ గ్రామానికి చెందిన కుభీర్ గంగుబాయి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. కాగా.. బాధిత కుటుంబాన్ని గురువారం బీజేపీ జిల్లా అధ్యక్షురాలు పడకంటి రమాదేవి పరామర్శించారు. గంగుబాయి మృతికి ఉన్న కారణాలను ఆమె కుమా రుడు రాజన్నను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని ఓదార్చారు. మండల బాధ్యుడు గజేందర్, నాయకులు ఆసిఫ్ ఖాన్, దేవి దాస్, సాదు ప్రభాకర్, రవి, సోమ సత్తయ్య, నారాయణ, శేఖర్, చాట్ల సాయన్న తదితరులున్నారు.

# బాధితురాలికి బీమా చెక్కు అందజేత


పంచశీలకు చెక్కును అందజేస్తున్న మ్యాక్స్ సిబ్బంది

**తానూర్ :** మండల కేంద్రంలోని మ్యాక్స్ కార్యాలయంలో గురువారం వడ్గాం గ్రామా నికి చెందిన మద్నూరు పంచశీలకు మంజూరైన రూ. 25వేల బీమా చెక్కును మ్యాక్స్ అధికా రులు అందజేశారు. పంచశీల భర్త మద్నూరు పోతాజీ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా.. బీమా మంజూరైనట్లు తెలిపారు. మ్యాక్స్ అధ్యక్షురాలు చిప్పవార్ లక్ష్మీబాయి, ఐఎఫ్ఈడీ రాజశేఖర్, కోఆర్డినేటర్ ఆంజనే యులు, ఫెడరేషన్ అధ్యక్షులు భోజాబాయి, సీఈవో ధర్మేంధర్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# దోషులను కఠినంగా శిక్షించాలి


రాస్తారోకో చేస్తున్న దళితులు

**లోకేశ్వరం :**
మహారాష్ట్రలోని పుణె జిల్లాలో ఉన్న బీమా కోరేగాంలో దళితు లపై కొందరు దుండగులు దాడి చేయడం అమానుషమని, దోషు లను వెంటనే పట్టుకొని కఠినంగా శిక్షించాలని మండల అంబే ద్కర్ సంఘం, బీఎస్పీ ఆధ్వర్యంలో తహసీ ల్దార్ లోకేశ్వర్‌రావుకు వినతి పత్రం అందజే శారు. కార్యక్రమంలో మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు దిగంబర్, మాజీ సర్పంచి గంగన్న, మాజీ ఎంపీటీసీ సాయన్న, పిప్రి గంగన్న, గంగాధర్, ప్రభాకర్, రాజు, సురేశ్, సాయన్న, శ్రీనివాస్, బీఎస్పీ మండలాధ్య క్షుడు పృథ్వీరాజ్, ఉపాధ్యక్షుడు ప్రసాద్ తదిత రులు పాల్గొన్నారు.


తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న దళిత సంఘాల నాయకులు

**దళితుల రాస్తారోకో**

**బాసర :** భైంసా-నిజామాబాద్ రహదారిపై మండలంలోని టాక్లి గ్రామం వద్ద గురువారం దళితులు రాస్తారోకోకు దిగారు. మహారాష్ట్రలోని బీమా కోరేగాం గ్రామంలో దళితులపై దాడులకు పాల్పడిన దోషులను కఠినంగా శిక్షించాలని దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. రాస్తారోకోతో సుమారు రెండు కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. విషయం తెలు సుకున్న ఎస్సై మహేశ్ సంఘటన స్థలానికి చేరుకొని రాస్తారోకోను విరమింపజేశారు.

# ఉత్తమ సేవలకు గుర్తింపు..!

## 11మందికి సేవ అవార్డుల ప్రదానం


అకున్ సబర్వాల్ తో అవార్డు అందుకున్న ఉద్యోగులు

**ఆదిలాబాద్ అర్బన్, నమస్తే తెలంగాణ :** వివిధ శాఖల్లో ఉత్తమ సేవలందిస్తున్న ప్రభుత్వ ఉద్యోగులకు రాష్ట్ర సర్కారు గుర్తింపు నిస్తోంది. యూనిఫాం ఉద్యోగులు పోలీస్, ఎక్సైజ్, ఫైర్, అటవీశాఖలో సేవలందించిన ఉద్యోగులను అవార్డుకు ప్రభుత్వం ఎంపిక చేసింది. పోలీసు, ఫైర్, అటవీశాఖ అధికారులకు ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు నూతన సంవత్సరంలో ప్రశంసా పత్రంతో పాటు నగదు రివార్డును అందజేశారు. ఎక్సైజ్ శాఖలో ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు గురువారం డైరెక్టర్ ఆఫ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ కమిషనర్ అకున్ సబర్వాల్ నగదుతో పాటు ప్రశంసా పత్రాలను అందజేశారు. దీంతో యూనిఫాం ఉద్యోగుల్లో నూతన ఉత్సాహం నెలకొంది.

**సేవలకు గుర్తింపుగా..**

గతంలో ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నప్పుడు ఆయా ప్రభుత్వాలు ఉద్యోగులతో పని చేయించుకున్నారే తప్ప వారికి సరైన గుర్తింపును ఇవ్వలేదు. స్వరాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారు. ఇందులో ప్రభుత్వ శాఖల ఉద్యోగులను భాగస్వామ్యం చేశారు. ఉత్తమ సేవలందించిన వారికి ప్రశంసా పత్రాలతో పాటు నగదు రివార్డులను నూతన సంవత్సర కానుకగా ప్రకటించింది. అడవుల రక్షణలో అటవీశాఖ అధికారులు తమ ప్రాణాలను తెగించి బాధ్యతగా విధులు నిర్వహిస్తున్న వారిని అలాగే అగ్ని ప్రమాదాల నివారణలో చురుగ్గా ఉంటూ ఉత్తమ సేవలను అందించిన ఆశాఖ ఉద్యోగులను, ఫ్రెండ్లీ పోలీసింగ్‌లో భాగంగా ప్రజలతో మమేకమై వారితో సత్సంబందాలను మెరుగు అందుబాటులో ఉండి సేవలు చేస్తున్న పోలీస్ ఉద్యోగులు, గుడుంబా నియంత్రణ, దేశీదారు అక్రమ రవాణాను నివారణకు విశేషంగా కృషి చేస్తున్న ఎక్సైజ్‌శాఖ ఉద్యోగులకు ఉత్తమ సేవల పురస్కారాలకు ఎంపిక చేశారు. ఈ మేరకు సీఎం కేసీఆర్ ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు జనవరి 1న ప్రశంసా పత్రాలతో పాటు నగదు రివార్డులను అందజేశారు. ఎక్సైజ్ శాఖ ఉద్యోగులకు గురువారం డైరెక్టర్ ఆఫ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ కమిషనర్ అకున్ సబర్వాల్ ప్రశాంసా పత్రాలతో పాటు నగదు పురస్కారాలను అందజేశారు.

**ఉత్తమ సేవల అవార్డు గ్రహీతలు వీరే..**

యూనిఫాం సర్వీస్ ఉద్యోగుల్లో ఉత్తమ సేవలు అందుకున్న వారిలో ఆదిలాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన ఏఆర్ ఎస్సై బి.శ్రీధర్ ఎంపిక కాగా.. ఏఆర్ కానిస్టేబుల్ సయ్యద్ మాజీద్ అలీ, ఏసీబీ డీఎస్పీ కార్యాలయంలో హెడ్‌కానిస్టేబుల్‌గా పని చేస్తున్న గంజేవార్ పోశెట్టి, టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో ఏఎస్సైగా పని చేస్తున్న కె.నర్సయ్య, ఫారెస్టు కార్యాలయంలో ఆదిలాబాద్ డీఎఫ్‌వోగా పని చేస్తున్న ఎస్.సాధన ఎంపికయ్యారు.

అగ్ని మాపక శాఖలోని ఉట్నూర్‌లో లీడింగ్ ఫైర్ మెన్‌గా పని చేస్తున్న బత్తవార్‌సింగ్, ఇచ్చోడ ఫైర్‌స్టేషన్‌లో లీడింగ్ ఫైర్‌మెన్లుగా పని చేస్తున్న బి.ప్రభాకర్, అల్లుల సత్యనారాయణ ఈ పతకానికి ఎంపికయ్యారు. ఎక్సైజ్ శాఖలోని ఇచ్చోడ పోలీస్ స్టేషన్‌లో ఎస్సైగా పని చేస్తున్న హన్మంత్‌రావు, హెడ్‌కానిస్టేబుల్ ముత్యంలు ఉన్నారు.

## రేపు కైలాస్ టెకిడికి రామారావ్ మహరాజ్ రాక

**బోథ్, నమస్తే తెలంగాణ :** మండలంలోని కైలాస్ టెకిడిలోని మహాదేవున్ని దర్శించుకునేందుకు శనివారం బంజారాల ఆరాధ్య దైవం శ్రీసంత్ రామారావ్ మహరాజ్ వస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. భక్తులు హాజరు కావాలని కోరారు.

## రేపు ఎన్‌ఎస్‌ఎస్ శిబిరం

**తలమడుగు :** మండలంలోని కప్పర్‌దేవి గ్రామ పంచాయతీ పరిధిలోని మందగూడ గ్రామంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో ఈనెల 6 నుంచి 12 వరకు ఎన్‌ఎస్‌ఎస్ శిబిరాన్ని నిర్వహించనున్నట్లు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రవీందర్ కుమార్, ఎన్‌ఎస్‌ఎస్ ప్రత్యేక అధికారి సంతోష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. శిబిరంలో తహసీల్దార్ అతీకొద్దీన్, ఎంపీడీవో సునీత, ఎస్సై సుబ్బారావు, గ్రామ పటేల్ దాంజీ పటేల్ ముఖ్య అతిథులుగా హాజరు కానున్నట్లు తెలిపారు.

## సింగిల్ ఫేజ్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు

**బోథ్, నమస్తే తెలంగాణ :** మండలంలోని కౌఠ (బీ) గ్రామంలో గురువారం ట్రాన్స్‌కో అధికారులు సింగిల్ ఫేజ్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేశారు. 'హైవోల్టేజీతో కాలుతున్న గృహోపకరణాలు' శీర్షికన ఇటీవల 'నమస్తే తెలంగాణ' లో వచ్చిన కథనానికి స్పందించారు. హైవోల్టేజీ వస్తున్న ట్రాన్స్‌ఫార్మర్‌ను తొలగించి మరో ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేశారు. ఏఈఈ లక్ష్మణ్ ఆధ్వర్యంలో లైన్‌మెన్ రవీందర్, సిబ్బంది బీ రమణ తదితరులు ట్రాన్స్‌ఫార్మర్ అమర్చిన వారిలో ఉన్నారు.

# గోమాతకు అంత్యక్రియలు



ఆవును ఖననం చేస్తున్న దృశ్యం

- ప్రత్యేక పూజలు
- వీహెచ్‌పీ, బజరంగదళ్ ఆధ్వర్యంలో ఖననం

**బోథ్, నమస్తే తెలంగాణ:** బోథ్ మండల కేంద్రంలో ని భగత్‌సింగ్‌చౌక్‌లో బుధవారం సాయంత్రం ఓ ఆవు మృతి చెందింది. గోమాతగా పూజించే ఆవుకు అంత్యక్రియలు నిర్వహించాలని విశ్వహిందూ పరిషత్, బజరంగ్‌దళ్ సభ్యులు నిర్ణయించారు. రాత్రి పూట ఆవు కళేబరాన్ని తీసుకెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఖననం చేశారు. కార్యక్రమం లో ఖాళారి శేఖర్, ఆడెపు హరీశ్, ఆడెపు నరేశ్, సిరిపురం సాయి, బోగ సాయి, కట్కూరి సాయి, చిట్టి సాగర్, ఎర్రోళ్ల సతీశ్, న్యానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## కూరగాయలు ధరలు కిలోకు గురువారం నాటి ధరలు)

| | |
|---|---|
| టమాట | రూ.20 |
| పచ్చిమిర్చి | రూ.40 |
| వంకాయ | రూ.35 |
| బీరకాయలు | రూ.75 |
| బెండకాయ | రూ.40 |
| దొండకాయ | రూ.30 |
| కాకరకాయ | రూ.40 |
| చిక్కుడుకాయ | రూ.45 |
| గోరుచిక్కుడు | రూ.50 |
| సొరకాయ | రూ.25 |
| షిమ్లా మిర్చి | రూ.50 |
| పత్తాగోబి (క్యాబేజీ) | రూ.20 |
| పూగోబి | రూ.45 |
| ఆల్చింతకాయ | రూ.30 |
| క్యారెట్ | రూ.40 |
| దోసకాయ | రూ.30 |
| వెల్లులి | రూ.60 |
| ఉల్లిగడ్డలు | రూ.40 |
| ఆలు | రూ.20 |
| అల్లం | రూ.40 |
| ఆకుకూరలు | రూ.5కి ఒక కట్ట |
| కొత్తిమీర | రూ.10కి 3కట్టలు |

## చికెన్ ధరలు.. కిలో

| | |
|---|---|
| బాయిలర్ | 120 |
| పౌల్ట్రీ | 110 |

## ఆదిలాబాద్ నుంచి హైదరాబాద్‌కు వెళ్లే బస్సులు

| సర్వీస్‌నెం. | సమయం | బస్సుపేరు |
|---|---|---|
| 7901 | 4.30 (ఏఎం) | సూపర్‌లగ్జరీ |
| 7903 | 7.00 (ఏఎం) | సూపర్‌లగ్జరీ |
| 7935 | 8.00 (ఏఎం) | సూపర్‌లగ్జరీ |
| 7907 | 9.00 (ఏఎం) | సూపర్‌లగ్జరీ |
| 7909 | 10.00 (ఏఎం) | సూపర్‌లగ్జరీ |
| 7911 | 11.00 (ఏఎం) | సూపర్‌లగ్జరీ |
| 7939 | 12.00 (పీఎం) | సూపర్‌లగ్జరీ |
| 7913 | 01.00 (పీఎం) | సూపర్‌లగ్జరీ |
| 7915 | 02.30 (పీఎం) | సూపర్‌లగ్జరీ |
| 7917 | 05.00 (పీఎం) | సూపర్‌లగ్జరీ |
| 7919 | 09.00 (పీఎం) | సూపర్‌లగ్జరీ |
| 7921 | 11.00 (పీఎం) | సూపర్‌లగ్జరీ |
| 7925 | 11.30 (పీఎం) | సూపర్‌లగ్జరీ |
| 7923 | 12.00 (ఏఎం) | సూపర్‌లగ్జరీ |
| 7929 | 12.30 (ఏఎం) | సూపర్‌లగ్జరీ |
| **ఆదిలాబాద్ నుంచి ఉట్నూర్ మీదుగా హైదరాబాద్‌కు వెళ్లే బస్సుల వివరాలు** | | |
| 7929 | 07.30(ఏఎం) | సూపర్‌లగ్జరీ |
| 7937 | 10.15(ఏఎం) | సూపర్‌లగ్జరీ |
| **రాజధానికి వెళ్లే ఏసీ బస్సులు ఆదిలాబాద్-హైదరాబాద్** | | |
| 7943 | 05.30(ఏఎం) | |
| 7960 | 03.00(పీఎం) | |
| 7905 | 11.15(పీఎం) | |
| **గరుడ ఏసీ బస్సు** | | |
| 1142 | 05.00(ఏఎం) | |
| 1138 | 01.30(పీఎం) | |
| 1140 | 11.45(పీఎం) | |
| **ఆదిలాబాద్ నుంచి గుంటూరుకు వెళ్లే బస్సుల వివరాలు..** | | |
| 7947 | 02.00(పీఎం) | సూపర్‌లగ్జరీ |
| 7975 | 03.30(పీఎం) | సూపర్‌లగ్జరీ |
| 7951 | 07.00(పీఎం) | సూపర్‌లగ్జరీ |
| **ఆదిలాబాద్ నుంచి వరంగల్ వెళ్లే బస్సు వివరాలు** | | |
| 7963 | 12.30(పీఎం) | ఎక్స్‌ప్రెస్ వయా ఉట్నూర్ |
| 7965 | 07.00(పీఎం) | ఎక్స్‌ప్రెస్ వయా నిర్మల్ |

## బంగారం ధరలు

| గ్రాములలో | ధర |
|---|---|
| బంగారం 10 గ్రాములు | రూ.32000 |
| వెండి 10 గ్రాములు | రూ.400 |

## రైళ్ల వేళలు

| రైలు పేరు | ఎక్కడి నుంచి ఎక్కడికి | బయల్దేరు సమయం |
|---|---|---|
| దీక్షభూమి ఎక్స్‌ప్రెస్ | కొల్హాపూర్ టు ధన్‌బాద్ | ఉ.2.05 |
| పాట్నా ఎక్స్‌ప్రెస్ | పాట్నా టు పూర | ఉ.2.10 |
| ప్యాసింజర్ | ఆదిలాబాద్ టు పర్లి | ఉ.4.00 |
| నాందేడ్ స్పెషల్ | ఆదిలాబాద్ టు నాందేడ్ | ఉ.7.30 |
| నందిగ్రామ్ ఎక్స్‌ప్రెస్ | నాగ్‌పూర్ టు ముంబై | మ.1.05 |
| ప్యాసింజర్ | ఆదిలాబాద్ టు పూర | మ.3.15 |
| కృష్ణా ఎక్స్‌ప్రెస్ | ఆదిలాబాద్ టు తిరుపతి | రా.8.15 |
| పాట్నా ఎక్స్‌ప్రెస్ | పూర్ణ టు పాట్నా | రా.10.15 |
| దీక్షభూమి ఎక్స్‌ప్రెస్ | ధన్‌బాద్ టు కొల్హాపూర్ | ఉ.10.00 (మంగళ) |
| సంత్రగాంచి ఎక్స్‌ప్రెస్ | సంత్రగాంచి టు నాందేడ్ | ఉ.2.30 (గురు) |
| సంత్రగాంచి ఎక్స్‌ప్రెస్ | నాందేడ్ టు సంత్రగాంచి | ఉ.5.45 (సోమ) |

## రేడియోలో నేటి కార్యక్రమాలు

| | |
|---|---|
| ఉదయం 7.15 | అంబటాల్ల సంగతులు |
| సాయంత్రం 6.25 | గిరిపదం |
| రాత్రి 7.15 | కిసాన్‌వాణి |
| రాత్రి 9.20 | పుస్తకంతో |
| రాత్రి 9.35 | మనపురాణం |

## సినిమాలు

| | |
|---|---|
| నటరాజ్ | హలో |
| నటరాజ్ డీలక్స్ | టైగర్ జిందాహై |
| మహేశ్వరి | ఎంసీఏ |
| గణేశ్ | టు కంట్రీస్ |

# గ్రహ గమనాలు

గొల్లపెల్లి సంతోష్ కుమార్ శర్మ

**మేషం :** అనుకున్న పనులు సమయానికి పూర్తి కాకపోవటం లేదా అనుకోని అడ్డంకులు రావటం వలన మానసికంగా చికాకుకు, కలతకు లోనవుతారు. మీ స్నేహితుల కారణంగా సమస్య కొంత తగ్గుతుంది. మీ పిల్లల ఆరోగ్య విషయంలో జాగ్రత్త అవసరం. ఆర్థిక సంబంధ వ్యవహారాలకు అనుకూల దినం కాదు.

**వృషభం :** ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. ఉదర లేదా ఛాతి సంబంధ సమస్యలు ఉండే అవకాశముంది. మీ కుటుంబ సభ్యుల లేదా బంధువుల ఆరోగ్యం కూడా మీ ఆందోళనకు కారణమవుతుంది. నీరు, ఆహారం విషయంలో జాగ్రత్త అవసరం. ఇతరుల విషయాలలో జోక్యం చేసుకుని అవమానం పాలవకండి.

**మిథునం** మీ మనసు, ఆలోచనలు స్థిరంగా ఉండవు. అనాలోచిత నిర్ణయాల కారణంగా ఆత్మీయులతో వివాదాలు ఏర్పడటం కానీ, వారి కోపానికి గురవటం కానీ జరగవచ్చు. ఉద్యోగం , పని విషయంలో నిర్లక్ష్యం చేయకండి. మీ బంధువులలో ఒకరి నుంచి అనుకోని సాయాన్ని పొందుతారు. ప్రయాణాల్లో జాగ్రత్త అవసరం. ఆర్థిక విషయాలు పెద్దగా అనుకూలించవు.

**కర్కాటకం :** ఇతరులతో వ్యవహరించేటప్పుడు జాగ్రత్తగా ఉండటం మంచిది. మీ మాటతీరు కానీ, వ్యవహార శైలికానీ ఎదుటివారిని ఇబ్బంది పెట్టే అవకాశముంది. వివాదాల్లో తలదూర్చకండి, దాని కారణంగా మీ ఆత్మీయులు దూరమయ్యే అవకాశముంటుంది. ఆర్థికంగా సామాన్యంగా ఉంటుంది.

**సింహం :** మీ స్నేహితులతో ఆనందంగా గడుపుతారు. శారీరకంగా, మానసికంగా ఉల్లాసంగా ఉంటారు. మీ జీవితభాగస్వామి మీకు అనుకోని బహుమతి అందించే అవకాశమున్నది. ఉద్యోగ విషయంలో సామాన్యదినం. ఎక్కువసేపు ఇంటిలో ఉండాలని, కుటుంబ సభ్యులతో గడపాలని కోరుకుంటారు.

**కన్య :** ఈ రోజు ఆర్థికంగా సామాన్యంగా ఉంటుంది. ఖర్చులు పెరిగే అవకాశముంటుంది. మీ కుటుంబ సభ్యుల కొరకు లేదా విలువైన వస్తువులు కొనుగోలు చేయటం కొరకు ఎక్కువ డబ్బు ఖర్చు చేస్తారు. మాట విషయంలో జాగ్రత్త అవసరం. మీ మాట కారణంగా ఇబ్బందులు వచ్చే అవకాశముంటుంది.

**తుల :** ఆర్థికంగా అనుకూలంగా ఉంటుంది. అనుకోని విధంగా డబ్బురావటం కానీ, లేదా మిత్రులు, బంధువుల ద్వారా ఆర్థిక సహాయం అందటం కానీ జరుగుతుంది. మీరు తలపెట్టిన పనులు సులువుగా పూర్తి చేయగలుగుతారు. ఉద్యోగంలో కానీ వ్యాపారంలో కానీ అనుకోని శుభపరిణామాలుంటాయి.

**వృశ్చికం :** మీ వ్యాపార లేదా ఉద్యోగ సంబంధ ప్రయత్నాలు ఒక కొలిక్కి వస్తాయి. అలాగే విదేశీయానం గురించి కానీ, ఉద్యోగంలో మార్పు గురించి కానీ మీరు చేస్తున్న ప్రయత్నాలు ఫలిస్తాయి. స్థిరాస్థి సంబంధ వ్యవహారాలకు, పై అధికారులను కలవటానికి అనుకూల దినం. మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది.

**ధనుస్సు :** దూరప్రదేశం నుంచి వచ్చిన మిత్రులను కానీ, చిన్ననాటి మిత్రులను కానీ కలుసుకుంటారు. అలాగే విదేశీయానానికి సంబంధించి ఒక ముఖ్యసమాచారాన్ని అందుకుంటారు. పని ఒత్తిడి కారణంగా అలసటకు గరవుతారు. అనుకోని ఖర్చులు అవుతాయి. ఆధ్యాత్మిక క్షేత్రదర్శనం చేసుకుంటారు.

**మకరం :** చేపట్టిన పనుల్లో అనుకోని ఆటంకాలు ఎదురవుతాయి. ప్రయాణాలు వాయిదా పడతాయి. మానసికంగా ఒత్తిడికి లోనవుతారు. మాట విషయంలో జాగ్రత్త అవసరం. అపార్థాల కారణంగా బంధువులతో వివాదాలు ఏర్పడతాయి. ప్రయాణంలో జాగ్రత్త అవసరం. మీ పిల్లల గురించి శుభవార్త వింటారు.

**కుంభం :** ఈ రోజు మీ వృత్తికి సంబంధించిన ఒప్పందాలు పూర్తి చేస్తారు. కొత్త ప్రాజెక్టులు కాంటాక్టులు పూర్తి చేస్తారు. మీ వ్యాపార భాగస్వామితో వ్యవహరం చేసేటప్పుడు జాగ్రత్త అవసరం. అనవసర అపోహలకు తావివ్వకండి. మీ జీవిత భాగస్వామి ఆరోగ్య విషయంలో అనుకూల ఫలితాలు ఏర్పడతాయి.

**మీనం :** ఈ రోజు మీరు చేపట్టిన పనులు విజయవంతంగా పూర్తి చేయగలుగుతారు. ఆవేశానికి, అత్యుత్సాహానికి పోకుండా పనులు పూర్తి చేయండి. మీ పై అధికారులతో వ్యవహరించేటప్పుడు జాగ్రత్త అవసరం. మీ ఆరోగ్యం మెరుగుపడుతుంది. బ్యాంకు లేదా వ్యక్తుల నుంచి రావలసిన ఆర్థిక సహాయం అందుతుంది.

సలహాలు సూచనల కోసం.. onlinejyotish.comని చూడండి

# నాగోబా ఏర్పాట్లు వేగవంతం చేయాలి

కలెక్టర్ దివ్య



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ దివ్య దేవరాజన్

ఆదిలాబాద్ అర్బన్, నమస్తే తెలంగాణ :

**నాగోబా జాతర సమీపిస్తున్న** తరుణంలో ఏర్పాట్లను అధికారులు వేగవంతం చేయాలని కలెక్టర్ దివ్య దేవరాజన్ అధికారులను ఆదేశించారు. టీటీడీసీ సమావేశ మందిరంలో జాతర ఏర్పాట్లపై గురువారం అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జాతరకు వచ్చే గిరిజనులకు, భక్తులకు సౌకర్యాలు కల్పించాలని, గత సమావేశంలో శాఖల వారీగా కేటాయించిన పనులు చేపట్టాలన్నారు. పనులు ప్రారంభానికి ముందే పరిపాలన అనుమతులు పొందాలని అధికారులకు సూచించారు. రోడ్లు, తాగునీరు, మరుగుదొడ్లు, శానిటేషన్, విద్యుత్తు లైట్లు, బారీ కేడ్లు, భూముల చదును, స్టాళ్ల ఏర్పాటు, రవాణా సౌకర్యం వంటి సదుపాయాలను కల్పించాలని తెలిపారు. 16న రాత్రి చేపట్టే పూజా కార్యక్రమాలకు కావాల్సిన సామగ్రిని సమకూర్చాలని దేవదాయ శాఖ కమిషనర్‌ను ఆదేశించారు. ఎప్పటి లాగే నిర్వహించే ఆటల పోటీలను జిల్లా స్పోర్ట్స్ అధికారి సహకారం తీసుకోవాలని సూచించారు. ప్రతిపాదిత పనులు, కావాల్సిన నిధుల ప్రతిపాదనలు సహాయ కలెక్టర్ గోపికి సమర్పించాలన్నారు. దర్బార్ జరిగే ప్రదేశంలో ఏర్పాట్లు నాణ్యమైనవి ఉండాలని తెలిపారు. సంప్రదాయ బద్ధంగా నిర్వహించే జాతరకు అప్పగించిన పనులు సమష్టిగా పూర్తి చేయాలన్నారు. ఎలాంటి లోటుపాట్లు ఉండొద్దన్నారు.

సమావేశంలో సహాయ కలెక్టర్ డాక్టర్ గోపి, డీఆర్‌డీవో రాజేశ్వర్ రాథోడ్, జడ్పీసీఈవో జితేందర్‌రెడ్డి, ట్రాన్స్‌కో ఎస్ఈ చౌహాన్, ఈఈలు మారుతి, మూర్తి, రమేశ్, సుశీల్, గిరిజన సంక్షేమ శాఖ డీడీ పోశం, దేవదాయ సహాయ కమిషనర్ విజయ్‌కుమార్, వివిధ శాఖల అధికారులు, గిరిజన సంక్షేమ శాఖ పరిపాలన అధికారి భీము తదితరులు పాల్గొన్నారు.



పాల్గొన్న వివిధ శాఖల అధికారులు

## కలెక్టర్‌కు 'జాగృతి' శుభాకాంక్షలు



కలెక్టర్ దివ్యకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న తెలంగాణ జాగృతి నాయకులు

ఆదిలాబాద్ టౌన్ : కలెక్టర్ డి.దివ్యకు తెలంగాణ జాగృతి నాయకులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టరేట్‌లో ఆమెను గురువారం కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జాగృతి చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమన్నారు. తెలంగాణ సంస్కృతిని, బతుకమ్మ పండుగకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు తీసుకొచ్చారన్నారు. మరిన్ని సామాజిక కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో జాగృతి జిల్లా కన్వీనర్ రంగినేని శ్రీనివాస్‌రావు, అధికార ప్రతినిధి గోలి శంకర్, పీఆర్‌వో చెన్న సాయికృష్ణ, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు గంట ప్రమోద్ కుమార్, బోథ్ నియోజకవర్గ కన్వీనర్ అడె నూర్‌సింగ్ ఉన్నారు.

## భూమారెడ్డికి డీఆర్‌డీప ఉద్యోగులు..



భూమారెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న డీఆర్‌డీప డెయిరీ కమిటీ బాధ్యులు

ఆదిలాబాద్ అర్బన్, నమస్తే తెలంగాణ : రాష్ట్ర డెయిరీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ లోక భూమారెడ్డికి డీఆర్‌డీప ఉద్యోగులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పాలకేంద్రం గెస్ట్‌హౌస్‌లో డీఆర్‌డీప డెయిరీ కమిటీ ఉద్యోగులు బిట్ల గంగన్న, శ్రీనివాస్ రెడ్డి, శరత్ రెడ్డి, మహేందర్, వసంత్ బుధవారం రాత్రి డీడీసీ చైర్మన్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. జిల్లాలో పాడిపరిశ్రమను అభివృద్ధి చేయాలని, పాలకేంద్రంలో ఉత్పత్తిని పెంచే విధంగా ప్రణాళికలు తయారు చేయాలని భూమారెడ్డి ఉద్యోగులకు సూచించారు. ఇందుకు తాను అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందజేస్తానని తెలిపారు.

## అథ్లెటిక్స్ పోటీలకు 30 మంది విద్యార్థులు ఎంపిక



పోటీలను ప్రారంభిస్తున్న డీవైఎస్‌వో వెంకటేశ్వర్లు

తెలంగాణచౌక్ : అథ్లెటిక్స్ సబ్ జూనియర్ స్పోర్ట్స్ మీట్ పోటీలకు 30 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. జిల్లా కేంద్రంలోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో గురువారం నిర్వహించిన పాఠశాల స్థాయి అండర్-10, 12, 14 అథ్లెటిక్స్ పోటీలను జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి వెంకటేశ్వర్లు జెండా ఊపి ప్రారంభించారు. 100 మీ., 200మీ., 400మీ., 800 మీటర్ల పరుగు, లాంగ్‌జంప్, హైజంప్, షార్ట్‌పుట్‌లో పోటీలను నిర్వహించారు. ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాలకు చెందిన నాలుగు వందల మంది పోటీల్లో పాల్గొన్నారు. డీవైఎస్‌వో మాట్లాడుతూ.. విద్యార్థుల్లో ప్రతిభను వెలికి తీసేందుకు పోటీలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతిభ కనబర్చిన 30మంది ఈనెల 7, 8, 9 తేదీల్లో హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో రాష్ట్ర స్థాయి పోటీలను నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు పార్థసారథి, దయానందరెడ్డి, జక్కుల శ్రీనివాస్, రాజేశ్, కృష్ణ, విఠల్‌రెడ్డి, సంఘ మిత్ర తదితరులు పాల్గొన్నారు.

## శాంతిని పరిరక్షించాలి : ఎస్పీ

ఇంద్రవెల్లి : సమాజంలో శాంతిని పరిరక్షించే బాధ్యత పోలీసులపై ఉందని, ప్రజలు దీన్ని అర్థం చేసుకొని ముందుకు సాగాలని ఎస్పీ విష్ణు వారియర్ అన్నారు. మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌ను ఆయన గురువారం సందర్శించారు. ఆదివాసీ గిరిజనులు చేపడుతున్న ఉద్యమాలతో పాటు భీమా కోరేగావ్ సంఘటనకు దళితులు నిర్వహించిన బంద్ విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జిల్లాలో శాంతియుత వాతావరణం నెలకొందన్నారు. ఉద్యమం చేపడుతున్న ఆదివాసీ గిరిజనులు పోలీసులకు పూర్తిగా సహకరించి శాంతియుతంగా తమ హక్కులను సాధించుకోవాలన్నారు. ఉట్నూర్ డీఎస్పీ వెంకటేశ్‌తోపాటు ఎస్సై గంగారామ్ అప్రమత్తంగా ఉంటూ తీసుకొంటున్న ముందస్తు చర్యలతోపాటు వారి పనితనం, కృషిని గుర్తించి అభినందించారు. కార్యక్రమంలో ఉట్నూర్ డీఎస్పీ వెంకటేశ్, ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ కమాండెంట్ కేవై ప్రశాంత్‌కుమార్, ఎస్సై గంగారామ్ తదితరులు ఉన్నారు.